JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | బుధవారం 10-06-2026
Medchal - Malkajgiri | Wednesday 10-06-2026

Follow: jayabherinews

సంపుటి : 03 | సంచిక : 09
పేజీలు : 8 | వెల : 5
Vol. 03 | Issue 09 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me



jayabheripaper@gmail.com



## తెలంగాణను చిరు జల్లులు పలకరిస్తున్నాయి

- జోగులాంబ గద్వాల జిల్లా ద్వారా నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయి

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు మంగళవారం ప్రవేశించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ నైరుతి రుతుపవనాల రాకతో.. రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా భీకరమైన ఎండలు, ఉక్కపోత, వేడితో అల్లాడిపోతున్న ప్రజలను.. చిరు జల్లులు పలకరిస్తున్నాయి. జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు పలు ప్రాంతాల్లో వర్షం పడే సూచనలు ఉన్నాయని పేర్కొంది. జోగులాంబ గద్వాల జిల్లా ద్వారా నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయి. నైరుతి రాకతో జోగులాంబ గద్వాల జిల్లాతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఆకాశంలో మేఘాలు దట్టంగా కమ్ముకున్నాయి. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది. జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 15 మిల్లీమీటర్ల నుంచి 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ఇక హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు భారీ వర్షాలు పడనున్నట్లు అంచనా వేశారు. నైరుతి రుతుపవనాల ఆగమనంతో.. వర్షాలు పడగా.. అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు నాటడం కోసం వర్షాలు పడాలని గత కొన్ని రోజులుగా రైతులు చేస్తున్న ఆర్తనాదాలు తీరాయి. తొలకరి వర్షాలు పడుతుండటంతో.. పొలం పనులు ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే పొలం రెడీ చేసుకున్న రైతులు.. విత్తనాలు విత్తేందుకు సిద్ధం అవుతున్నారు.

## బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగిస్తాం



మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" బహిరంగ సభలో పాల్గొన్నారు. మహిళా శక్తి, మహాలక్ష్మి పథకాల్లో భాగంగా మహిళా స్వయం సహాయక సమాఖ్య, మండల మహిళా సమాఖ్యలకు చెక్కులను అందజేశాను. 553 బస్సుల అద్దె ఛార్జీల నిమిత్తం TGSRTC నుంచి మండల మహిళా సమాఖ్యలకు రూ.20.34 కోట్ల చెక్కును అందజేశాను. వడ్డీ లేని రుణాలకు సంబంధించి రూ.500 కోట్ల చెక్కును ఆడబిడ్డలకు అందజేశాను. రాష్ట్రంలోని మహిళల ఉచిత ప్రయాణ సౌకర్యానికి సంబంధించిన రూ.10,700 కోట్ల చెక్కును అందజేశాను.

> రానున్న రోజుల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మరో 3 వేల బస్సులను ఆర్టీసీకి అప్పగిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి పథకం కింద ఆర్టీసీకి అప్పగించిన 553 బస్సులకు అదనంగా మరో 3 వేల బస్సులను మహిళా సంఘాల ద్వారా అద్దె ప్రాతిపదికన అప్పగిస్తామని చెప్పారు.

జయభేరి, హైదరాబాద్ :

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మహిళా శక్తి పథకం - మహిళా సంఘాల యాజమాన్యంలోని 553 బస్సుల నిర్వహణను టీజీఆర్టీసీకి అప్పగించే కార్యక్రమంలో బస్సులకు ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే వరకు విశ్రమించేది లేదన్నారు. జిల్లా, మండల, గ్రామ సంఘాలు ఎవరు బస్సులు కొనుగోలు చేసినా ఆర్టీసీకి అప్పగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. "స్వయం సహాయక సంఘాల్లో ప్రస్తుతం 67 లక్షల మంది సభ్యులున్నారు. కోటి మందిని సభ్యులుగా చేర్పించండి. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే బాధ్యత నాది" అంటూ మహిళల సంక్షేమానికి తీసుకున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సమగ్రంగా వివరించారు.

...మిగతాది 2 లో



## 36 ఏళ్ల స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఇలాంటి ఘటన జరగలేదు

- విశాఖలో పర్యటించిన డిప్యూటీ సీఎం
- స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనాస్థలిని పరిశీలించిన పవన్ కళ్యాణ్
- బాధితులకు పరిహారం ప్రకటించిన పవన్

జయభేరి, విశాఖ :

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో సోమవారం జరిగిన ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. ప్రమాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖలో పర్యటించారు. ఘటనాస్థలిని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి కార్మికుని కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున తక్షణ పరిహారంతోపాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్లాంట్లో ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. పర్మినెంట్ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద రూ. 1.72 కోట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు రూ. 45.75 లక్షలు అందిస్తామని, గాయపడినవారి వైద్యానికి అయ్యే మొత్తం ఖర్చులను స్టీల్ ప్లాంట్ యాజమాన్యమే పూర్తిగా భరిస్తుందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రమాద ఘటనపై బొకారో స్టీల్ ప్లాంటుకు చెందిన త్రిసభ్య కమిటీ దర్యాప్తు చేస్తుందని, కమిటీ అందించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చూస్తామన్న పవన్ కళ్యాణ్.. మరణించిన

...మిగతాది 2 లో



## రేవంత్ మైండ్ గేమ్ లో కేసీఆర్

2 లో




> ఆర్అండ్‌బీ ఈఎన్సీ అవినీతి చిట్టా బయటికి వచ్చింది. హైదరాబాద్‌లో ఏసీబీ అధికారులు 11 ప్రాంతాల్లో 16 బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించగా.. భారీగా అవినీతి బాగోతం బయటికి వచ్చింది. ఆదాయానికి మించి ఆస్తుల కేసులో తనిఖీలు చేసిన ఏసీబీ అధికారులకు రూ. 60 లక్షల నగదు దొరికింది. అంతేకాకుండా 3 కిలోల బంగారం, మద్యం సీసాలు లభించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. మోహన్ నాయక్ మొత్తం ఆస్తుల విలువ రూ. 100 కోట్లకు పైనే ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

- ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ రూ.100 కోట్ల అవినీతి చిట్టా
- 3 కిలోల గోల్డ్ సీజ్
- 11 ప్రాంతాల్లో 16 బృందాలు

జయభేరి, హైదరాబాద్ :

హైదరాబాద్ మాదాపూర్‌లోని రోడ్లు భవనాల శాఖ ఈఎన్‌సీ మోహన్ నాయక్ ఇళ్లు, ఆఫీసుల్లో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయన్న ఆరోపణల నేపథ్యంలో.. మోహన్ నాయక్ ఇంటితోపాటు.. ఆయన కుటుంబ సభ్యులు, బంధువుల నివాసాలు కలిపి.. 11 ఇతర ప్రాంతాల్లో ఏకంగా 16 ఏసీబీ టీంలు ఒకేసారి తనిఖీలు నిర్వహించాయి. తెల్లవారుజామునే తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భారీగా డబ్బు, బంగారం, మద్యం బాటిళ్లు దొరికినట్లు ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇక ఇప్పటివరకు బయటపడ్డ వివరాల ప్రకారం.. ఆయన ఆస్తులు మొత్తం రూ.100 కోట్లకు పైనే

...మిగతాది 2 లో

## రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ భయాలు ?



జయభేరి, న్యూఢిల్లీ :

ఈ నెల 18న జరిగే రాజ్యసభ ఎన్నికలు చాలా లెక్కల్ని మార్చబోతున్నాయి. ముఖ్యంగా రాజ్యసభలో ఎన్డీయే ఈ ఎన్నికలతో మూడింట రెండొంతుల మెజార్టీ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా సీట్ల సంఖ్యను స్వల్పంగా పెంచుకునే అవకాశాలున్నాయి. ప్రాంతీయ పార్టీలు మాత్రం దెబ్బతినడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎన్నికలను క్రాస్ ఓటింగ్ భయాలు వెంటాడుతున్నాయి. మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క రాజ్యసభ సీటు మాత్రమే గెల్చుకునే బలం ఉంది. దీంతో ఈసారి చాలా వ్యూహాత్మకంగా తమిళనాడుకు చెందిన మీనాక్షి నటరాజన్ ను మధ్యప్రదేశ్ నుంచి బరిలో దింపింది. అయితే ఆమెను ఎలాగైనా ఓడించేందుకు మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై బీజేపీ వల విసురుతోంది. దీంతో అప్రమత్తమైన కాంగ్రెస్ పార్టీ.. తమ ఎమ్మెల్యేలను కర్నాటక రాజధాని బెంగళూరుకు తరలించింది. మరిన్ని కనుగొనండి వ్యాపార వార్తలు అంతర్జాతీయ వార్తలు ఆర్థిక సలహాలు వీడియో కంటెంట్ వార్తల సబ్‌స్క్రిప్షన్ పోలింగ్ పూర్తయ్యే వరకు ఎమ్మెల్యేలను బెంగళూరులోనే ఉంచాలని పార్టీ నాయకత్వం నిర్ణయించడంతో, వారు మధ్యప్రదేశ్ నుండి తరలివెళ్లడం ప్రారంభించారు.భోపాల్‌లో ప్రతిపక్ష నేత ఉమాంగ్ సింఘార్ నివాసంలో నిన్న రాత్రి జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్షం సమావేశం అనంతరం ఈ నిర్ణయం వెలువడింది. ీంతో ఇవాల్టి నుంచి పార్టీ ఎమ్మెల్యేలందరినీ కర్ణాటకలోని బెంగళూరుకు తరలిస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ్ రేవనాథ్ చౌరే తెలిపారు. బీజేపీ సభ్యులు "నోట్ల సంచులతో" తమను సంప్రదించారని కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనకు చెప్పారని, అయితే తాము అలాంటి ఆఫర్లను తిరస్కరించామని వారు చెప్తున్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

3 లో

మొదటిపేజీ తరువాయి

## బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగిస్తాం

"మహిళా శక్తికి ఈ ప్రభుత్వంలో చోటుంది. 2034 వరకు కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. త్వరలోనే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటిస్తా. మహిళా సంఘాలు స్థానికంగా వ్యాపార ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి" అని చెప్పారు. "రాష్ట్రంలో రైతులు లాభసాటి వ్యవసాయం దిశగా ఆలోచనలు చేయాలి. పంటల మార్పిడి జరగాలి. వడ్లు, మొక్కజొన్నలే కాదు కందులు, మినుములు, పెసళ్ల వంటి పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్ల తోటలు సాగుచేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి రూ. 2,400 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను ప్రారంభించుకున్నాం" అని గుర్తుచేశారు. "పంట మార్పిడిపై రైతులు, రైతు సమాఖ్యలకు అవగాహన కల్పించాలి. మహిళా సంఘాలు ఆ బాధ్యతను తీసుకోవాలి. మహిళా సంఘాల్లో చదువుకున్న అవగాహన కలిగిన మహిళలు రైతుల్లో చైతన్యం కల్పించాలి" అని కోరారు. "ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టడానికి సంపూర్ణంగా సహకరిస్తా. మహిళల పర్యవేక్షణ ఉంటే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా సాగుతాయని చాలా విషయాల్లో నిర్వహణ బాధ్యతను వారికే అప్పగిస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరు మీదే మంజూరు చేస్తున్నాం. పట్టణాల్లో 1 లక్ష ఇండ్లు కట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆ ఇండ్లను కూడా మహిళ పేరిటే ఇస్తాం. ఆస్తి ఏదున్నా ఆడబిడ్డల పేరునే ఉండాలి. మంచి మనసుతో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి వరుణ దేవుడు కూడా కరుణించారు" అని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. "మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా రూ. 10 వేల కోట్లకు పైగా ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. అమ్మ ఆదర్శ పాఠశాల పేరుతో రాష్ట్రంలోని 27 వేల పాఠశాలల నిర్వహణ బాధ్యత ఆడబిడ్డలకు అప్పగించాం. మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ బాధ్యతనిచ్చాం. పెట్రోల్ బంకులను అప్పగిస్తున్నాం. జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నా గుర్తించి పెట్రోల్ పంపులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కలెక్టర్లను ఆదేశించాం. 8 వేల స్త్రీ శక్తి భవనాలను ఒకేసారి ప్రారంభించుకున్నాం. భవిష్యత్తులో ప్రణాళికలు రచించుకోవడానికి జిల్లా కేంద్రాల్లో మహిళా శక్తి భవనాలు కార్పొరేట్ స్థాయిలో రాబోతున్నాయి. స్వయం సహాయక సంఘాలకు రూ. 61 వేల కోట్లు బ్యాంకు లింకేజీ ఇవ్వడమే కాకుండా సున్నా వడ్డీ కింద బ్యాంకులకు రూ. 2 వేల కోట్లు చెల్లించాం" అని చెప్పారు. మహిళా శక్తి, మహాలక్ష్మి పథకాల్లో భాగంగా స్వయం సహాయక సమాఖ్య, మండల మహిళా సమాఖ్యలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెక్కులను అందజేశారు. ఆర్టీసీకి అప్పగించిన బస్సులపై అద్దె రూపేణా రూ. 20.34 కోట్ల చెక్కు, ఉచిత ప్రయాణం కింద ఆదా చేసిన రూ. 10,700 కోట్లు, వడ్డీ లేని రుణ పథకం కింద రూ. 500 కోట్ల చెక్కులను అందించారు.

## ఇలాంటి ఘటన జరగలేదు

కార్మికుల పిల్లల చదువులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రమాదంలో మరణించిన ఉద్యోగికి పదవీ విరమణ వయసు వరకూ, వారి కుటుంబ సభ్యులు ప్రస్తుతం ఉంటున్న స్టీల్ ప్లాంట్ క్వార్టర్లలోనే ఉచితంగా ఉండొచ్చని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక ఘటన స్థలంలో కార్మికులతో మాట్లాడాన్న పవన్ కళ్యాణ్.. సరైన భద్రతా ప్రమాణాలు పాటించలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆధునీకరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహించిందని, దశాబ్దాల నాటి పాత పరికరాలు, యంత్రాలను మార్చకుండా వాడటం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు ఆరోపిస్తున్నారని వెల్లడించారు. గత 36 ఏళ్ల స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఇలాంటి ఘటన ఎప్పుడూ జరగలేదని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చిన్నపాటి లీకేజీలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పటికీ, ల్యాడిల్ బకెట్ పేలిపోవడం ఇదే మొదటిసారని అన్నారు. ఈ రకమైన పేలుడు అత్యంత అరుదైనదన్న డిప్యూటీ సీఎం.. త్రిసభ్య కమిటీ ప్రమాదం జరిగిన స్టీల్ మెల్టింగ్ షాప్ విభాగాన్ని పరిశీలిస్తుందన్నారు. ద్రవ ఉక్కును తరలించే లాడెల్ బకెట్ స్లైడ్ గేట్ తెరవకముందే పేలుడు ఎందుకు సంభవించింది? ఇది సాంకేతిక లోపమా? ఇంకేదైనా సమస్య? ఇలా అన్ని కోణాల్లో కమిటీ దర్యాప్తు జరుపుతుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అలాగే విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యలు, యాజమాన్య లోపాలు వంటి అంశాలపై త్వరలోనే కార్మిక సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. స్టీల్ ప్లాంటులో ఏం జరుగుతుందో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్మిక సంఘాల నేతలతో మాట్లాడి తెలుసుకుంటానని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనేదే కూటమి ప్రభుత్వం ఆకాంక్ష అని చెప్పిన పవన్ కళ్యాణ్.. కార్మిక సంఘాలు రాజకీయాలకు అతీతంగా పని చేసినప్పుడే కార్మికులకు నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు.

## ఆర్అండ్‌బీ ఈఎన్‌సీ అవినీతి చిట్టా

ఉంటాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటిదాకా.. రూ.60 లక్షల నగదు, 3 కిలోల బంగారం, 35 మద్యం సీసాలు, భారీగా ఆస్తి పత్రాలు లభించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. అందులో 15 బంగారు బిస్కెట్లు కూడా ఉన్నట్లు తెలిపారు. వీటితోపాటు హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో రూ.కోట్ల విలువైన వ్యవసాయ భూములు ఉన్నాయని.. వాటికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మోహన్ నాయక్ అక్రమాస్తులపై 16 ఏసీబీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయని వివరించారు. సాయంత్రం వరకు మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. 2025 సెప్టెంబర్‌లో ఆర్ అండ్ బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ)గా మోహన్ నాయక్ పదవిలోకి వచ్చారు. అంతకుముందు స్టేట్ రోడ్స్ చీఫ్ ఇంజినీర్‌గా, ఆర్డీసీ (రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ఎండీగా మోహన్ నాయక్ పలు విభాగాల్లో విధులు నిర్వర్తించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం మోహన్ నాయక్‌కు ఈఎన్సీగా ప్రమోషన్ ఇచ్చింది. అయితే.. ఆర్ అండ్ బీ ఈఎన్‌సీగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం కూడా గడవకముందే మోహన్ నాయక్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ఏకకాలంలో చాలా ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టి.. మోహన్ నాయక్ అవినీతి చిట్టాను బయటికి తీశారు. తన హోదాను అడ్డం పెట్టుకుని ఆర్అండ్‌బీ శాఖలో టెండర్లు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో మోహన్ నాయక్ భారీ ఎత్తున అవినీతి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల రూపంలో భారీగా డబ్బులు తీసుకున్నట్లు చాలా రోజులుగా ఆరోపణలు ఉన్నట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మోహన్ నాయక్ ఆర్థిక లావాదేవీలపై రహస్య నిఘా పెట్టి.. పక్కా సమాచారంతోనే దాడులు చేసినట్లు పేర్కొన్నారు.


## రేపు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

- 10, 11 తేదీల్లో ఢిల్లీలోనే ఉండనున్న ముఖ్యమంత్రి
- ఎన్డీఏ, నీతి ఆయోగ్ సమావేశాల్లో పాల్గొననున్న సీఎం

**జయభేరి, అమరావతి, జూన్ 9:**

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనుకు ఢిల్లీ వెళుతున్నారు. జూన్ 10, 11వ తేదీల్లో సీఎం ఢిల్లీలో ఉండనున్నారు. 10వ తేదీ బుధవారం ఉదయం 11.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు. మధ్యాహ్నం 3.00 గంటల నుంచి రాత్రి 9.00 గంటల వరకు జరిగే ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. 11వ తేదీ గురువారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించే నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఉదయం 9.15 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సీఎం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీ నుంచి బయలుదేరి రాత్రి 9.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# మోడీ సరికొత్త రికార్డ్



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తాజాగా సరికొత్త రికార్డు సృష్టించారు. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధాన మంత్రిగా ఇప్పటి వరకు ఉన్న అన్ని రికార్డులను ఆయన తిరగరాశారు. దేశంలో ఒక్క ఒక్కడుగా ఆయన చరిత్ర సృష్టించారు. గతంలో మాజీ ప్రధాని ఇందిర పేరిట ఉన్న రికార్డును కొన్నాళ్ల కిందట అధిగమించిన మోడీ.. ప్రస్తుతం ఆమె తండ్రి, భారత తొలిప్రధాన మంత్రి చాచా నెహ్రూను కూడా పాలనలో అధిగమించారు. దేశానికి ప్రధాన మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన నాయకుడిగా మోడీ సంచలన రికార్డును సొంతం చేసుకున్నారు.ఈ నెల 10వ తేదీ నాటికి.. మోడీ.. దేశానికి ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసి నేత చరిత్ర సృష్టించనున్నారు. భారతదేశ రాజకీయ, పరిపాలనా చరిత్రలో 2026 జూన్ 10 ఒక సువర్ణ అధ్యాయంగా లిఖించబోతుంది. దేశాన్ని నిరంతరాయంగా అత్యధిక కాలం పాలించిన తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న చారిత్రక రికార్డును ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజున అధికారికంగా అధిగమించనున్నారు.2014 మే 26న తొలిసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ఇప్పటి వరకు నిరాఘాటంగా ఆ పదవిలోనే ఉన్నారు. 2014, 2019 ఎన్నికల్లో దేశవ్యాప్తగా బీజేపీ ప్రభంజనం సృష్టించి.. మోడీ ప్రధాని అయ్యే అవకాశం కల్పించింది. ఇక, 2024లో బీజేపీకి ఒంటరిగా సీట్లు తగ్గినప్పటికీ.. మిత్రపక్షాలైన టీడీపీ, జేడీయూ, జనసేన సహా.. అనేక చిన్నా చితకా పార్టీల మద్దతుతో మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని పీఠాన్ని అలంకరించారు 12 ఏళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ప్రముఖంగా ప్రస్తావించారు.

భారతదేశం అనేక పరివర్తనలకు సాక్ష్యంగా నిలిచిందని, ఈ మార్పుల్లో ప్రధానమైనది పేద, అణగారిన వర్గాల ప్రజల సంక్షేమేనని అన్నారు. ప్రధాని మోడీ వరుసగా మూడో సారి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ, స్వచ్ఛ భారత్, పిఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కార్యక్రమాలను ఉదహరించిన మోడీ, ప్రజలకు గౌరవం, అవకాశాలు దక్కేందుకు తమ ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతుందన్నారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ 'అంత్యోదయ' నుండి ప్రేరణ పొందిందని, దశాబ్దాలుగా వెనుకబడిన వారికి అభివృద్ధి ద్వారా వచ్చే ప్రయోజనాలు చేరేలా చూడటమే తమ లక్ష్యమని ప్రధాని అన్నారు. పేదలకు మెరుగైన జీవన నాణ్యతను అందించడంలో సాంకేతికత కీలక పాత్ర పోషించడం కూడా ఆనందంగా ఉందన్నారు. లబ్ధిదారులకు నేరుగా చెల్లింపులు, డిజిటల్ వేదికల ద్వారా మద్దతు ప్రజలకు ప్రత్యక్షంగా, పారదర్శకంగా చేరుతోందన్నారు. 'ఇది లీకేజీలను తగ్గించింది, సామర్థ్యాన్ని మెరుగుపరిచింది, పాలనపై నమ్మకాన్ని బలోపేతం చేసింది.

ఈ విధంగా 'గరీబ్ కల్యాణ్' ను ముందుకు తీసుకెళ్లే ప్రయాణం మానవ సాధికారత దిశగా, మన వికసిత్ భారత్ కలను సాకారం చేసే దిశగా సమిష్టి ఉద్యమంగా మారింది' అని ప్రధాని పేర్కొన్నారు. 2024 పార్లమెంటరీ ఎన్నికలలో విజయం సాధించిన తరువాత, జూన్ 9,2024న మోడీ వరుసగా మూడోసారి దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2014 మే 26న తొలిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన రెండవ పదవీకాలం 2019 మే 30న ప్రారంభమైంది.గతంలోనూ మూడు సార్లు ప్రధాని అయిన వారు ఉన్నా.. వరుసగా.. ప్రధాని కావడం, సుదీర్ఘకాలం వరుసగా పాలన సాగించే విషయాల్లో మోడీనే ఫస్ట్ నిలిచారు. 2014, మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మోడీ నెల 10వ తేదీ నాటికి వరుసగా 4,399 రోజుల పాలనను పూర్తి చేసుకోనున్నారు. ఇది దేశంలోనే అత్యధిక రికార్డు.

1952.. మే 13న దేశ తొలి ప్రధానిగా నెహ్రూ ప్రమాణం చేశారు. ఆయన 1964, మే 27న మరణించే వరకు వరుసగా 4,398 రోజుల పాటు ఆ పదవిలో కొనసాగారు. ఇప్పుడు ఆ రికార్డును మోడీ తోసిపుచ్చి.. తానే సరికొత్త రికార్డును సృష్టించారు. బుధవారం నాటికి మోడీ 4,399 రోజుల పాటు వరుసగా పీఎం సీటులో కూర్చున్న ఏకైక నేతగా నిలిచారు.ఇక, ఇందిరమ్మ విషయానికి వస్తే.. మధ్యలో ఓడినా.. మొత్తంగా 4077 రోజుల పాటు భారత దేశానికి ఏకైక మహిళా ప్రధానిగా పనిచేశారు. అయితే.. ఈ రికార్డును గత ఏడాదే మోడీ అధిగమించారు. 2025, జులై 25న 4,078 రోజుల నిరంతరాయ పాలన రికార్డును మోడీ నమోదు చేయడం గమనార్హం.

భారతదేశం 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల దేశం. మన యువ జనాభా, పెరుగుతున్న మధ్యతరగతి, విస్తరిస్తున్న మౌలిక సదుపాయాలు భారతదేశ వృద్ధికి చోదక శక్తులుగా ఉన్నాయి. గత 12 సంవత్సరాలుగా, భారతదేశం 'సంస్కరించు, సాధించు, పరివర్తన చెందు' అనే నినాదంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వ రాజకీయ సంకల్పంతో, ఈ సంస్కరణల రథం పూర్తి వేగంతో దూసుకుపోతోంది. నేడు భారతదేశానికి ప్రతిష్ట, విస్తృతి, డిమాండ్, స్థిరత్వం, అన్నింటికంటే ముఖ్యంగా 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం ఉన్నాయి. అందువల్ల, సంకల్పంతో కూడిన పెట్టుబడుల వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఇక ఇప్పటి వరకు ప్రధాని మోదీ 44 అంతర్జాతీయ గుర్తింపులు సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో ఏదేశాధినేతకు దక్కని గౌరవం నరేంద్ర మోదీకి దక్కింది.కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశానికి పునాదులు వేయడం నెహ్రూ కాలపు అవసరమైతే.. భారీ ప్రభుత్వ ప్రణాళికల నుండి చురుకైన, సాంకేతికత ఆధారిత పంపిణీ వ్యవస్థ ద్వారా భారతదేశాన్ని ఒక అంతర్జాతీయ ఆర్థిక శక్తీగా నిలపడం ప్రధాని మోదీ పదవీకాలపు ముఖ్య లక్షణంగా నిలిచింది. 2026 బుధవారం మోదీ దాటనున్న ఈ చారిత్రాత్మక మైలురాయి, ఇరవై ఒకటవ శతాబ్దపు నవ భారత పరిపాలనకు ఒక స్పష్టమైన నిర్వచనాత్మక నమూనా.ఇదిలావుంటే.. మోడీ సాధించిన ఈ రికార్డును అధిగమించే పరిస్థితి కనుచూపు మేరలో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం.





# రేవంత్ మైండ్ గేమ్ లో కేసీఆర్

**జయభేరి, హైదరాబాద్, జూన్ 9 :**

కేసీఆర్ దమ్ముంటే అసెంబ్లీకి రావాలి. పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చ పెడదాం. ఒకవేళ ఆ చర్చలో నేను ఓడిపోతే అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ కు క్షమాపణలు చెబుతా" "వచ్చే ఎన్నికల్లో నా సంగతి చూస్తానంటున్న కేసీఆర్ కు పాలమూరు గడ్డపై సవాలు విసురుతున్నా. నిన్ను మళ్లీ మొలకెత్తనివ్వం. మీ పార్టీ జెండాలు ఎగురనివ్వం. గద్దెలు కూలుతాయి. పార్టీ గుర్తును మర్చిపోవాల్సిందే" "వచ్చే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి రావటం ఖాయం. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు తథ్యం. వచ్చే ఎన్నికల్లో ఆయన డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించిన ఊళ్లలో కేసీఆర్ ఓట్లు అడగాలి. నేను ఇందిరమ్మ ఇళ్లు కట్టిన ఊళ్లల్లో ఓట్లు అడుగుతా. ఇలా చేస్తే కేసీఆర్ కు డిపాజిట్లు కూడా రావు'. "పాలూమరు ప్రాజెక్టులపై పాదయాత్ర చేస్తామని బీఆర్ఎస్ నాయకులు బయలుదేరారు. పాలమూరు నుంచి కాశీ వరకు పొర్లుదండాలు పెట్టినా వాళ్ల పాపాలు తీరవు. ప్రజలు క్షమించరు" "ప్రజలు ఇచ్చిన ధైర్యంతో గల్లీలో ఉండే కేడీతోనైనా.. ఢిల్లీలో ఉండే మోడీతో అయినా కొట్లాడతా. కేసీఆర్ మేకవన్నె పులి అని గుర్తించక రెండుసార్లు ముఖ్యమంత్రి చేశాం. దొంగలకు సద్దులు మోసే వారితో జాగ్రత్తగా ఉండాలి. మన వారైనా అప్రమత్తత అవసరం. వనపర్తిలో ఒకరు.. పాలమూరులో ఒకరు మోపు అయ్యారు.తాజాగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో ప్రజాపాలన ప్రగతి ఉత్సవాల సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో కీలకమైనవి. ఎప్పటిలానే ఆయన తరచూ తాను చెప్పే కొన్ని మాటల్ని ఈ సభలోనూ రిపీట్ చేశారు. ఎప్పటిలానే మరోసారి కేసీఆర్ కు సవాలు విసిరారు. గతంలో అసెంబ్లీకి రావాలని తరచూ కోరే ఆయన..ఇటీవల కాలంలో అసెంబ్లీలో చర్చకు రావాలన్న ఛాలెంజ్ చేశారు. గతానికి ఈసారి తేడా ఒక్కటే. అసెంబ్లీలో నిర్వహించే చర్చలో తాను కానీ ఓడితే అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ కు క్షమాపణలు చెబుతానంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

### రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు

తెలంగాణాలో రాజకీయాన్ని ఏకపక్షం చేసుకోవాలని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాజకీయాల్లో అదను చూసి దెబ్బ తీయాలని సామెత ఉంది. విపక్షం వీక్ గా ఉన్నపుడే జోరు చేయాలని తెలిసిన వారే ముందుకు సాగుతారు. రేవంత్ రెడ్డి ఇపుడు అదే పంథాను అనుసరిస్తున్నారు. బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ అయితే గత రెండున్నరేళ్ళుగా ఫాం హౌజ్ లోనే ఉంటున్నారు. ఓటమి తరువాత ఎందుకో ఆయన మునుపటి మాదిరిగా దూకుడు చేయడం లేదు. దాంతో ఈ అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతి పెద్ద అడ్వాంటేజ్ గా తీసుకుని స్పీడ్ పెంచేశారు అని అంటున్నారు. రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఎన్నికలు నేడో రేపో అన్నట్లుగా ఆయన హడావుడి చేస్తున్నారు. తాజాగా చూస్తే ఆయన బీఆర్ఎస్ కి బలం ఉంది అన్న చోట పాలమూరు లో పర్యటించారు. అక్కడ భారీ బహిరంగ సభను నిర్వహించడమే కాదు ఏకంగా కేసీఆర్ కే సవాల్ చేశారు. తన రెండున్నరేళ్ల పాలన కేసీఆర్ పదేళ్ల పాలనకు తేడా ఏంటో చర్చిద్దాం సిద్ధమేనా అని సవాల్ చేశారు. కేసీఆర్ చర్చకు రెడీ అంటే తాను కూడా రెడీ అన్నారు. అభివృద్ధి సంక్షేమం విషయంలో తాను బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన అందిస్తున్నానని రేవంత్ రెడ్డి చెప్పుకున్నారు. ఇక ఈ మధ్య కాలంలో అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని తమ ప్రభుత్వం ఏమి చేసిందో తాను చెబుతాను అని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.కేసీఆర్ అయితే జనం లోకి రావడం లేదు. ఆయన గత డిసెంబర్ లో ప్రెస్ మీట్ పెట్టారు. ఒక రోజు శీతాకాల సమావేశాలకు అటెండ్ అయ్యారు. 2026 లో కొత్త ఏడాదిలో మూడు ప్రాంతాలలో మూడు భారీ బహిరంగ సభలు పెడతామని కూడా ప్రకటించారు. కానీ అవేమీ జరగలేదు. యధా ప్రకారం కేసీఆర్ ఫాం హౌజ్ కే పరిమితం అయిపోయారు. మరో వైపు బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళ్ళి కొత్త పార్టీని పెట్టుకుంది ఆమె బాణాలు బీఆర్ఎస్ మీదనే ఎక్కుపెడుతోంది. అదొక చికాకు అనుకుంటే హరీష్ రావు బీజేపీలో చేరిపోతున్నారని కాంగ్రెస్ నేతలు చేస్తున్న ప్రకటనలు మరో చికాకుగా మారాయి. వాటికి హరీష్ రావు ధీటుగా బదులిస్తూ ఖండిస్తున్నప్పటికీ జనంలో గులాబీ పార్టీ రేకులు విడిపోతున్నాయని చెప్పడానికే ఈ వ్యూహాత్మకమైన విమర్శలు అన్నది కూడా ఉంది. ఇక కేటీఆర్ విమర్శలు కానీ ఆయన స్టేట్మెంట్స్ కానీ కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. తన మీదకు ఇద్దరు నాయకులను వదిలేశారని కానీ వారి వల్ల ఏమీ కాదని రేవంత్ రెడ్డి హరీష్‌కేటీఆర్ లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు గమనార్హం. తనకు సమ ఉజ్జీ కేసీఆర్ తప్ప బీఆర్ఎస్ లో ఎవరూ కారని రేవంత్ రెడ్డి చెప్పకనే చెబుతున్నారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే కేసీఆర్ ఇప్పటప్పట్లో వచ్చే అవకాశం అయితే కనిపించడం లేదని అంటున్నారు. దాంతో రేవంత్ రెడ్డి దూకుడు రాజకీయం తెలంగాణాలో కొనసాగుతోంది. పైగా 2034 వరకూ మాదే అధికారం అని బల్ల గుద్ది మరీ రేవంత్ రెడ్డి చెబుతున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- సంగారెడ్డి జిల్లా సమీక్షా సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి

**జయభేరి, సంగారెడ్డి, జూన్ 09:**



సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య జిల్లాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే ప్రభుత్వ లక్ష్యం, ప్రతి శాఖ పనితీరుపై నిరంతర సమీక్ష కొనసాగుతోంది. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాం. తాగునీరు, సాగునీరు, రోడ్లు, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం. రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉంది. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూస్తున్నాం. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దని అధికారులను ఆదేశించాం. బస్తాలు, రవాణా, నిల్వ సౌకర్యాల కొరత లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలి. రైతులు గంటల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి రాకూడదు. దళారుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టి రైతులకు గిట్టుబాటు ధర అందేలా చర్యలు తీసుకుంటాం. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, వారి శ్రమకు తగిన గౌరవం కల్పిస్తాం. రైతులకు నష్టం జరిగే పరిస్థితులను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఆయిల్ పామ్ రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే లాభదాయక పంట. ఇతర నూనె గింజల పంటలతో పోలిస్తే ఎకరాకు ఎక్కువ దిగుబడి లభిస్తుంది. ఒకసారి నాటితే 2530 సంవత్సరాల వరకు దిగుబడి పొందే అవకాశం ఉంటుంది. పండించిన పంటకు మార్కెట్‌పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది, ఎందుకంటే కొనుగోలు వ్యవస్థ అందుబాటులో ఉంటుంది. దేశంలో వంట నూనెల దిగుమతులను తగ్గించడంలో ఆయిల్ పామ్ సాగు కీలక పాత్ర పోషిస్తుంది. రైతుల ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు మంచి ప్రత్యామ్నాయంగా మారుతోంది. రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు, సబ్సిడీలు, సాంకేతిక సలహాలు అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తోంది. ఆయిల్ పామ్ సాగు ద్వారా వ్యవసాయాన్ని వాణిజ్యపరంగా మరింత బలోపేతం చేయవచ్చు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు దృష్టి సారించాలి. రైతుల పెట్టుబడి భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

రైతు భరోసా ద్వారా రైతులకు వ్యవసాయ పెట్టుబడుల కోసం ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రైతు భరోసా, రైతు బీమా, ధాన్యం కొనుగోళ్లు, పంట బోనస్ వంటి కార్యక్రమాలతో రైతులకు అండగా నిలుస్తున్నాం. రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరుగుతోందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరుగుతోందని తెలిపారు. రాజకీయ ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే లబ్ధిదారుల జాబితా రూపొందిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు, ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, సరఫరా గొలుసు అంతరాయాల ప్రభావం ఎరువుల మార్కెట్‌పై పడింది. యూరియా ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్థాల సరఫరా, రవాణా ఖర్చులపై ప్రపంచ పరిస్థితుల ప్రభావం ఉంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తోంది. జిల్లాలకు అవసరమైన మేర యూరియా కేటాయింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కొందరు యూరియాను అవసరానికి మించి నిల్వ చేసుకోవడం వల్ల కూడా స్థానికంగా కొరత కనిపించే పరిస్థితులు ఏర్పడుతుంటాయి. ఎరువుల పంపిణీపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం అని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజలు మెరుగైన చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అన్ని సౌకర్యాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. అత్యవసర వైద్యం, ప్రసూతి సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలతో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

వైద్య సిబ్బంది, అవసరమైన పరికరాలు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో విద్యా ప్రమాణాలు, విద్యార్థుల హాజరు శాతం, పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ఫలితాలపై అధికారులతో సమీక్ష నిర్వహించాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదా లేదా అనే విషయంపై ప్రత్యేకంగా ఆరా తీశాం. ఉపాధ్యాయుల ఖాళీలు, మౌలిక వసతుల కొరత, తరగతి గదుల పరిస్థితి, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలపై అధికారుల నుంచి వివరాలు తీసుకున్నాం. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించాం. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం పెరిగేలా విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించాం. జిల్లాలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా గంటలు, అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ల పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నాం. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడైనా అనధికారిక లేదా దీర్ఘకాలిక విద్యుత్ కోతలు ఉన్నాయా అనే అంశంపై అధికారుల నుంచి నివేదిక తీసుకున్నాం. రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వం ప్రకటించిన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతున్నదా లేదా అని సమీక్షించాం. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, లైన్ ఫాల్ట్‌లు, లోవోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించాం. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించాం. విద్యుత్ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశాం. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ఆధునికీకరించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సూచించాం. సంగారెడ్డి జిల్లాలోని SC, ST, BC, మైనారిటీ సంక్షేమ హాస్టళ్ల పనితీరు తెలుసుకున్నాం.

హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అందుతున్నాయా లేదా అని సమీక్షించారు. హాస్టళ్లలో మౌలిక వసతుల కొరత, భవనాల మరమ్మతులు, పడకలు, ఫర్నిచర్, మరుగుదొడ్ల పరిస్థితిపై నివేదిక కోరారు.

విద్యార్థుల విద్యా పురోగతి, పరీక్షల ఫలితాలు, ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాల అమలుపై అధికారులతో చర్చించారు. హాస్టళ్లలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి విద్యార్థికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి, వాటి ద్వారా ఎంతమంది పిల్లలు, గర్భిణీలు, బాలింతలు లబ్ధి పొందుతున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నాం. చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రీస్కూల్ విద్యపై ప్రత్యేకంగా సమీక్షించాం. పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు ఉన్నాయా అనే అంశంపై అధికారుల నుంచి నివేదిక తీసుకున్నాం. గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలు సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అని ఆరా తీశాం. పిల్లల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించాం. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది కావాలని సూచించాం. ఎక్కడైనా మౌలిక వసతుల కొరత ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖ ఎదుర్కొంటున్న సవాళ్లు, మౌలిక వసతుల అవసరాలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానర్సింహ గారు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎంపీ రఘునందన్ రావు, ఎంఎల్ఏ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..



## బోడుప్పల్ సర్కిల్ అభివృద్ధే లక్ష్యం

- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- రూ.80 లక్షలతో బీపీఆర్ కాలనీ-ఆర్ఎన్ఎస్ కాలనీ ప్రధాన మార్గం డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ సర్కిల్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా పాలన ప్రభుత్వం నిరంతరం నిధులు మంజూరు చేస్తోందని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. మంగళవారం బోడుప్పల్ సర్కిల్‌లోని బీపీఆర్ కాలనీ నుంచి ఆర్ఎన్ఎస్ కాలనీ ప్రధాన మార్గం వరకు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ, బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి బోడుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహా రెడ్డి, బీబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మకు రమేష్, మాజీ కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, బొమ్మకు కళ్యాణ్ కుమార్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జీ. సమతా యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకుడు అసర్ల బీరప్ప, పడతం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ విచారణకు హాజరైన మాజీ మేయర్

- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ గుర్తింపు
- పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**జయభేరి, మేడిపల్లి :**

గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించడంతో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మంగళవారం విచారణకు హాజరయ్యారు. 2023 అక్టోబర్‌లో తన ఫోన్ నంబర్‌ను ట్యాప్ చేసినట్లు అధికారులు చూపించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో ఆయన తండ్రి తోటకూర వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యంలో రాజకీయ ప్రయోజనాల కోసం తన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. విచారణ అనంతరం అజయ్ యాదవ్ మాట్లాడుతూ, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిఘా వ్యవస్థలను దుర్వినియోగం చేసి అక్రమ మార్గాల్లో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. తన తండ్రి విజయం దిశగా సాగుతుండటాన్ని తట్టుకోలేక అప్పటి మంత్రి మల్లారెడ్డి కుట్రపూరితంగా ఈ చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పోరాటం ప్రజల మద్దతుతో జరగాలని, నిఘా వ్యవస్థలు మరియు అక్రమ ఫోన్ ట్యాపింగ్‌లతో కాదని పేర్కొంటూ, ఈ వ్యవహారంలో బాధ్యులైన వారిపై సిట్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జోనల్ కమిషనర్ కి వినతి పత్రం

- మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




**జయభేరి, ఎల్బీనగర్ :**

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో IASని జిహెచ్ఎంసి కార్యాలయంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి మరియు సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మరియు నూతన రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. స్పందించిన జోనల్ కమిషనర్ ఒకటొకటిగా కాలనీలో ప్రతి అభివృద్ధి, సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 అధ్యక్షులు కృష్ణా రెడ్డి గారు , సురేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, గోపి, మహేష్, తదితరులు ఉన్నారు.

## గంజాయి మత్తులో వీరంగం

**జయభేరి, సత్తెనపల్లి :**

గంజాయి మత్తులో యువకుతు వీరంగం సృష్టించారు. ఒక మహిళతో వాగ్వాదం చేసారు. వలస కూలీపై విచక్షణారహితంగా దాడి చేసారు. దాడికి పాల్పడిన యువకులు జనసేన కార్యకర్తలుగా స్థానికులు చెబుతున్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని దమ్మాలపాడులో ఘటన జరిగింది. రామాలయ నిర్మాణ పనుల కోసం వచ్చామని చెప్పినా వినిపించుకోకుండా కార్మికుడిపై దాడి జరిపారని బాధితుడు పేర్కొన్నాడు.




## గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ

**జయభేరి, హైదరాబాద్ :**

గచ్చిబౌలి హిల్ రిడ్జ్ విల్లా లో నివాసం ఉంటున్న వ్యాపారవేత్త ఇంట్లో సుమారు 1 కేజీ బంగారు ఆభరణాలు వజ్రాలను నేపాల్ గ్యాంగ్ ఎత్తుకెళ్లింది. ఇంట్లో పనిచేసే నేపాల్కు చెందిన భార్యా భర్తలు ప్రధాన అనుమానితులుగా పోలీసులు భావిస్తున్నారు. నెల రోజుల క్రితమే వ్యాపారవేత్త వీరిని పనిలో పెట్టుకున్నారు. కొద్దిరోజుల క్రితం యజమాని కుటుంబం ముంబైకి వెళ్లి,ఆదివారం తిరిగి వచ్చేసరికి నేపాలీ దంపతులు మాయం అయ్యారు, ఇంట్లో తాళాలు పగలగొట్టినట్లు ఎలాంటి గుర్తులు లేకపోవడంతో మొదట వారు చెప్పకుండా వెళ్లిపోయారని వ్యాపార వేత్త భావించారు. పూజా గదిలోని విగ్రహానికి ఉన్న బంగారు గొలుసు, తదుపరి జరిపిన తనిఖీల్లో మరికొన్ని ఆభరణాలు మాయమైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు సిసిటివి (CCTV) ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు. రంగంలోకి దిగిన ప్రత్యేక దర్యాప్తు బృందాలు,నిందితుల కోసం గాలిస్తోన్నాయి.

## సర్ కార్యక్రమంలో పాల్గొనాలి

**జయభేరి, సికింద్రాబాద్ :**

ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని. ప్రముఖ చిత్ర దర్శకులు శేఖర్ కమ్ముల అన్నారు. మంగళవారం పద్మారావు నగర్ లోని ఆయన నివాసంలో ప్రత్యేక ఓటరు సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ కార్యక్రమం గురించి. సనత్ నగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ERO) వివరించారు. దర్శకులు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు SIR కార్యక్రమంలో పాల్గొనాలని, జాబితా లో తమ పేరు ఉండేలా పరిశీలన చెలుకోవడం తప్పని సరి అన్నారు.

# గుండ్లపోచంపల్లిలో ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిశీలన

- ఆక్రమణదారులపై కఠిన చర్యలు తప్పవని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరిక

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని గుండ్లపోచంపల్లి, మైసమ్మగూడ శివార్లలో ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన భూములు ఆక్రమణలకు గురయ్యాయన్న ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ కార్పొరేషన్ల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆ భూములను ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా కలెక్టర్ మనూ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అప్పటి ప్రభుత్వం 1991లో గుండ్లపోచంపల్లి-మైసమ్మగూడ శివార్లలోని సర్వే నంబర్ 509లో 49 ఎకరాల 20 గుంటల భూమిని ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిందని తెలిపారు. అయితే గత ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని మాజీ మంత్రి చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి కళాశాలలు, ఆసుపత్రులు నిర్మించుకున్నారని ఆరోపించారు.

భూముల ఆక్రమణకు పాల్పడిన వారెవ్వరైనా చట్టం ముందు సమానమేనని, ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన భూములను కబ్జా చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి స్పష్టం చేశారు. తాను రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గుండ్లపోచంపల్లిలో ఉన్న 49.20 ఎకరాల భూమిని అత్యంత త్వరలో రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, భూమి హద్దులను ఖరారు చేసి ఎస్సీ కార్పొరేషన్‌కు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములు, రైతుల భూములు లేదా కార్పొరేషన్‌లకు చెందిన భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంతటి వ్యక్తులైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించిన భూముల రక్షణ ప్రభుత్వం బాధ్యత అని, ఆక్రమణలకు గురైన ప్రతి అంగుళం భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూములను పరిరక్షించడం సామాజిక బాధ్యతగా భావించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సాయిపేట్ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. భూముల ఆక్రమణ అంశంపై ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరిస్తోందని, త్వరలోనే పూర్తి స్థాయి సర్వే అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

# రైతు గోసకు అండగా ఏనుగు సుదర్శన్ రెడ్డి

- వడ్ల కొనుగోలు కేంద్రంలో సమస్యలపై అధికారులతో సమీక్ష
- వర్షాలతో నష్టం వాటిల్లకముందే చర్యలు తీసుకోవాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్
- రెండు మూడు రోజుల్లో ప్రతి గింజను తరలిస్తామని అధికారుల హామీ
- ప్రతి గింజ తరలింపునకు చర్యలు తీసుకుంటామని అధికారుల హామీ



**జయభేరి, ఘట్కేసర్ :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి సందర్శించారు.

ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని సంబంధిత సివిల్ సప్లైస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి బస్తాల్లో నింపి సిద్ధంగా ఉంచినప్పటికీ, సరైన రవాణా సౌకర్యం లేక గత పది రోజులుగా అక్కడే నిల్వ ఉండిపోతున్న పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వర్షం కురిస్తే ధాన్యం తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు ఏడాది పొడవునా కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసి గోదాములకు తరలించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న సుదర్శన్ రెడ్డి, రవాణా సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ విషయంపై స్పందించిన సివిల్ సప్లైస్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతుల సమస్యలను అర్థం చేసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రవాణా సమస్యలను అధిగమించి వచ్చే రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, బూత్ అధ్యక్షులు ఎర్రోళ్ల మురళి, స్థానిక రైతులు, బీజేపీ నాయకులు, సివిల్ సప్లైస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పలువురు పాల్గొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఏనుగు సుదర్శన్ రెడ్డి భరోసా ఇచ్చారు.



## ఫ్యూచర్ సిటీని సందర్శించిన కాంగ్రెస్ నేతలు

- ఈనెల 10న సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

**జయభేరి, హైదరాబాద్ :**

ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డెవలప్మెంట్ అథారిటీ, స్కిల్ యూనివర్సిటీల ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ఐ.టి శాఖ మత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు, చైర్మన్లు సర్పంచులు వార్డు మెంబర్లు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా రైల్వే వంతెన ప్రజలకు అందుబాటులోకి



**జయభేరి, ఘట్కేసర్ :**

MMC ఘట్కేసర్ సర్కిల్ 6వ డివిజన్ లోని రైల్వే వంతెన పనుల్లో భాగంగా కొత్త 11 KV కరెంటు స్తంభా వేయించి, విద్యుత్ తీగలను తొలగింపజేసిన ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్. రైల్వే వంతెన పనుల్లో భాగంగా పాత కల్కి హాస్పటల్ దగ్గర వేస్తున్న స్లాబ్ కి విద్యుత్ తీగలు అడ్డు రావడంతో కాంట్రాక్టర్ సత్తిరెడ్డి మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ తెలపడంతో విద్యుత్ తీగలు మరమ్మత్తుల చేయించడం జరిగింది, కాంట్రాక్టు సత్తి రెడ్డి మీరు మాకు తెలిపిన విధంగా మీకు ప్రభుత్వం నుండి రావలసిన నిధులు కూడా విడుదల చేయించాం, అలాగే విద్యుత్ తీగలు అడ్డొస్తున్నాయి అని తెలుపడంతో తీపియడం జరిగింది, ముందు ముందు మీకు అన్ని విధాలుగా సహకారం అందిస్తాము, మీరు మాకు చెప్పిన విధంగా డే అండ్ నైట్ పనులు చేసి వేగవంతంగా రైల్వే వంతెన ప్రజలకు అందుబాటులో చేస్తామని తెలపడం జరిగింది, మీ మాటను గౌరవిస్తూ పనులు వేగవంతం చేయాలని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ములుగురం రామ్మోహన్, నాగభూషణం చారి, సారా శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సురేష్, తన్నీరు హరీష్, రామకృష్ణ, శివశంకర్, విద్యుత్ కాంట్రాక్టర్ మహంకాళి నవీన్ పాల్గొన్నారు.

## రామంతాపూర్లో దోపిడీ ముఠా అరెస్ట్

- నలుగురు రిమాండ్కు, బాలుడు సీసీఎల్ హోంకు తరలింపు



**జయభేరి, మేడ్చల్ :**

ఉప్పల్ పిఎస్ పరిధిలోని రామంతాపూర్లో దోపిడీలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యుల ముఠాను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.4,000 నగదు, నేరానికి ఉపయోగించిన యాక్టివా ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. జూన్ 7 అర్ధరాత్రి 1 గంట సమయంలో (తెల్లవారితే జూన్ 8) లక్ష్మీనారాయణ కాలనీకి చెందిన చంద్రశేఖర్ తన స్నేహితులతో కలిసి పెట్రోల్ కోసం వెళ్తుండగా మోడ్రన్ బేకరీ సమీపంలో నిందితులు దాడి చేసి శివకాంత్ వద్ద ఉన్న రూ.4,000 నగదును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనలో చంద్రశేఖర్ తలకు గాయమైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేపట్టి రామంతాపూర్ డీమార్ట్ సమీపంలో నిందితులను పట్టుకున్నారు. విచారణలో రాత్రివేళ ఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు పాల్పడుతున్నట్లు తేలింది. అరెస్టైన నలుగురు నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. కేసులో ఉన్న బాలుడిని సీసీఎల్ హోంకు తరలించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని అధికారులు అభినందించారు.

## వీధి కుక్కల దాడిలో 20 గొర్రె పిల్లలు మృతి



**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 09 :**

యాదగిరిగుట్ట మున్సిపల్ 8వ వార్డులోని ముక్కెర్ల స్వామికి చెందిన 20 గొర్రె పిల్లలను మంగళవారం వీధి కుక్కలు దాడి చేసి చంపేశాయి. సమాచారం తెలిసిన వెంటనే యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్, మునిపల్ కమిషనర్ శ్రీనివాస్, 8వ వార్డ్ కౌన్సిలర్ సత్యనారాయణ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ పాటు రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గొర్రె పిల్లలు మృతితో బాధితునికి తీవ్రంగా నష్టపోయాడని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

- మేడ్చల్ జిల్లా డీఈఓకు టియుడబ్ల్యూజే నాయకుల విజ్ఞప్తి



**జయభేరి, ఉప్పల్ :**

జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో 50 శాతం కల్పించేలా ప్రభుత్వ యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే ఐజేయు) మేడ్చల్ జిల్లా శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం జిల్లా విద్యాధికారి (డిఈఓ) రేణుకా దేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. 2026, 27 విద్యా సంవత్సరానికి గాను జిల్లా పరిధిలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇచ్చేలా తగు సూచనలతో ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిఇఓ వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఎవరైనా జర్నలిస్టులు తమ పిల్లలకు ఫీజు రాయితీ కోరుతూ ఆయా పాఠశాలల పేరుమీద వ్యక్తిగతంగా లెటర్ కావాలనుకునేవారు నేరుగా జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని విద్యాశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే( ఐజేయు) రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్ర, జిల్లా జర్నలిస్టు నాయకులు రామారావు, ప్రసాద్, భూపాల్, నరోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమృత కాలనీ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు

- రూ.కోటి ఐదు లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం
- నిధులు మంజూరు చేయించిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి



**జయభేరి, ఉప్పల్ :**

శివారు కాలనీలలోనూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి జీహెచ్ఎంసీ పరిధిలోని కాలనీలతో సమానంగా అభివృద్ధి చేయనున్నట్లుగా చెప్పారు. ఉప్పల్ డివిజన్ లోని అమృత కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఇటీవల ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి ఐదు లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో నెలకొన్న ఇతర సమస్యల పరిష్కారానికి కూడా కావాల్సిన నిధులను మంజూరు చేయించి పనులను చేయించేలా కృషి చేస్తానని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ఎర్ర ఐలేష్ యాదవ్, కాలనీ జనరల్ సెక్రటరీ పసునూరి బిక్షపతి, Mrs పద్మ బిక్షపతి, సల్లా ప్రభాకర్ రెడ్డి, కాలనీ కోశాధికారి రంగయ్య, Mrs సావిత్రి రంగయ్య, రాజశేఖర్, కాలనీ సభ్యులు నరసింహారెడ్డి, సురేంద్రబాబు, మహేందర్, రమేష్, లోకేష్, భాను ప్రసాద్, ఫిలిప్స్, సభ్యులు నాగరాజు, కొట్టే శ్రీనివాస్, రఘు మోహన్ రెడ్డి, LN రెడ్డి, నాగేశ్వరరావు, కుమార్ స్వామి, మక్బూల్, సుభాష్, కృష్ణా రెడ్డి, కృష్ణమూర్తి, వెంకటేష్, శ్రీనివాస్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం కోసం టీఆర్ఎస్ పోరుబాట

- చట్టం తేవాలని డిమాండ్ చేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ముట్టడి
- వందలాది మంది తెలంగాణ రక్షణ సేన కార్యకర్తల అరెస్ట్




**జయభేరి, హైదరాబాద్ :**

కార్పొరేట్ స్కూల్స్ ఫీజుల దోపిడీని అరికట్టేందుకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పోరుబాట పట్టింది. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లక్డీకాపూల్ లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ను ముట్టడించారు. గంటకు పైగా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ గేట్ ముందు బైఠాయించి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ ఒక్కసారిగా వంద శాతం నుంచి 150 శాతం వరకు ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులపై పెను భారం మోపాయని.. అయినా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ కు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి అండతోనే కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని తాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.


వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఫీ రీయింబర్స్‌మెంట్ పథకానికి మంగళం పాడేందుకు తీసుకువచ్చిన జీవో నం.7ను రద్దు చేయాలని కోరారు. రూ.11 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### తీవ్ర ఉద్రిక్తత

వందలాది మంది తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ను ముట్టడించడంతో లక్డీకాపూల్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్ నాయకులను పోలీసులు చెదరగొట్టే ప్రయత్నం చేయడంతో నాయకులు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఆఫీస్ గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు.

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టీఆర్ఎస్ నాయకుల ఆందోళనతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయ్యింది.

ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి నాంపల్లి, నారాయణగూడ, సైఫాబాద్, బంజారాగూడ, గోషామహల్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. అరెస్ట్ చేసే క్రమంలో జరిగిన తోపులాటలో పలువురు మహిళా నాయకులు గాయపడ్డారు.



## బాలాంజనేయస్వామికి పూజలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ సమీపంలోనున్న రామ్ నగర్ శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం అర్చకుడు రాజమూరి హనుమేష్ చారి ఆధ్వర్యంలో ఈ పూజలను సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్ ను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత భక్తులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనపై విచారణ

- బొకారో స్టీల్ ప్లాంట్ నుంచి త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**జయభేరి, విశాఖపట్నం :**

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున పరిహారం. క్షతగాత్రులకు రూ. 10 లక్షల పరిహారం, చికిత్సకి అయ్యే ఖర్చు మొత్తం ఆర్.ఐ.ఎన్.ఎల్. భరిస్తుంది. మృతుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం నాడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనా స్థలిని సందర్శించిన తరువాత అయన మీడియాతో మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాల కింద రెగ్యులర్ ఉద్యోగులకు రూ. 1.72 కోట్లు. కాంట్రాక్టు ఉద్యోగులకు రూ. 45.75 లక్షల అందుతాయి. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల పిల్లల మాదిరి మృతుల పిల్లల చదువులు కొనసాగించేందుకు సహకారం అందిస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రమాద ఘటనపై విచారణకు బొకారో స్టీల్ ప్లాంట్ నుంచి త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు. విచారణ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి సహకారం అందిస్తాం. స్టీల్ ప్లాంట్ కార్మికుల సమస్యలు, యాజమాన్య లోపాలు, సాంకేతికపరమైన ఇబ్బందులు తెలుసుకునేందుకు త్వరలో కార్మిక సంఘాలతో సమావేశం అవుతామని అన్నారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు.. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ జరగకూడదన్నదే కూటమి ప్రభుత్వ ఆకాంక్ష అని పవన్ కళ్యాణ్ అన్నారు.

# దళితుల భూములపై కన్నేస్తే ఊరుకోం

- 49 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూమికి సర్వే పూర్తయ్యాక ఫెన్సింగ్
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జయభేరి, మేడ్చల్ :**

దళిత విద్యార్థుల భవిష్యత్తు కోసం కేటాయించిన ఒక్క గజం భూమిని కూడా కబ్జా చేసేందుకు ఎవరినీ అనుమతించబోమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని గుండ్లపోచంపల్లి శివారులో ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి మంత్రి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ 1991లో గుండ్లపోచంపల్లి శివారు సర్వే నంబర్ 509లోని 49 ఎకరాల 20 గుంటల భూమిని దళిత విద్యార్థుల సంక్షేమం, శిక్షణా కార్యక్రమాల కోసం ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించారని తెలిపారు. తెలంగాణకు చెందిన ఎస్సీ విద్యార్థులకు ఉద్యానవన శిక్షణ అందించేందుకు ఉద్దేశించిన ఈ విలువైన భూమిని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములను కొందరు ప్రైవేట్ వ్యక్తులు గత ప్రభుత్వ అండదండలతో, ఆర్థిక బలాన్ని ఉపయోగించి అన్యాక్రాంతం



చేస్తున్నారని ఆరోపించారు.
దళితుల హక్కులకు భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. 49 ఎకరాల 20 గుంటల భూమికి సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక అందిన వెంటనే పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. "అన్యాక్రాంతం చేస్తున్న వారిలో ఎంత పెద్దవారు ఉన్నా సహించేది లేదు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని రక్షిస్తాం" అని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని వెంటనే సర్వే నిర్వహించాలని, హద్దు రాళ్లు, గేట్లు ఏర్పాటు చేసి భౌతిక స్వాధీన స్థితిపై నివేదిక అందించాలని ఆదేశించారు. అనంతరం భూమిని పూర్తిస్థాయిలో ఎస్సీ కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొస్తామని తెలిపారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా బాధ్యతతోనే తాను ఇక్కడికి వచ్చానని పేర్కొన్న మంత్రి, దళితుల ఆస్తులను కాపాడటంలో ప్రభుత్వం వెనుకడుగు వేయదన్నారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీయ ప్రభావాలకు ప్రభుత్వం భయపడదని, మాటల్లో కాదు చేతల్లో చూపిస్తామని హెచ్చరించారు. "దళిత విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ఈ 49 ఎకరాల 20 గుంటల భూమి సాధారణ ఆస్తి కాదు. దీనిని కాపాడటం సామాజిక బాధ్యత" అని మంత్రి పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల భూముల విషయంలో ఎవరైనా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడానికీ ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. "49 ఎకరాల 20 గుంటల్లో ఒక్క గజం భూమి పోయినా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది" అని హెచ్చరించారు. అదే సమయంలో ఆ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న రైతుల ప్రయోజనాలను కూడా పరిరక్షిస్తామని తెలిపారు. రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు అవసరమైన దారులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎవరైనా రైతులను అడ్డుకునేందుకు ప్రయత్నించినా, తమ ప్రభావాన్ని చూపాలని భావించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ అంశంపై రాష్ట్ర రెవెన్యూ మంత్రికి కూడా నివేదిక సమర్పించి భూముల రక్షణకు అవసరమైన చర్యలు వేగవంతం చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, వీసీ అండ్ ఎండీ హనుమంత్ నాయక్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి బి. శ్రీధర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. శంకర్, మేడ్చల్ ఆర్డీవో శ్యాం ప్రసాద్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి (DSCDO) వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (DTDO) పద్మజ, మేడ్చల్ తహసీల్దార్ (ఇన్‌చార్జి) అనూష తదితరులు పాల్గొన్నారు.




## ఒక్కో పోస్టుకు 88 మంది అభ్యర్థులు

**జయభేరి, లక్నో, జూన్ 9 :**

ఓ చేత్తో డిగ్రీ పట్టా.. మరో చేత్తో ఖాళీ పొట్ట పట్టుకుని తిరుగుతున్నాం సార్. ఉద్యోగం ఎవడూ ఇవ్వడం లేదు. ఎక్కడికి వెళ్లినా రిఫరెన్సులు అడుగుతున్నారు. ఉద్యోగం ఇవ్వకుంటే అనుభవం ఎక్కడి నుంచి వస్తుంది.. ఈ దేశం ఇలా నాశనం అవుతోంది అంటే దానికి ప్రధాన కారణం మీరే సార్. మీరు ఉద్యోగాలు ఇవ్వరు. మమ్మల్ని బతకనివ్వరు" అప్పట్లో విపరీతంగా ప్రాచుర్యం పొందిన ఓ చిత్రంలో కథానాయకుడు చెప్పిన డైలాగ్ ఇది.ఆ సినిమా ఇప్పటికాలానికి నిజంగా సరిపోతుంది. కొన్ని సంవత్సరాల క్రితమే ఇప్పటి పరిస్థితి ఊహించి ఆ సినిమా తీసినట్టు కనిపిస్తోంది. ఆ సినిమాలో మాదిరిగానే ఇప్పుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులు హాహా కారాలు చేస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కు భారీగా దరఖాస్తులు చేస్తున్నారు. ఆ పోటీ ఎంతలా ఉందంటే ఒక్క ఉద్యోగానికి దాదాపు 88 మంది దరఖాస్తు చేసుకునేలా.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 32,679 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉద్యోగాలకు దాదాపు 28.86 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ ప్రకారం ఒక్కొక్క పోస్టుకు 88 మంది పోటీ పడుతున్నారు. మూడు రోజులపాటు రాధా పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తండోపతండాలుగా వెళ్లిపోతున్నారు. అభ్యర్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రవాణా ఏర్పాటు చేయలేకపోవడంతో.. రైల్వే స్టేషన్ లు.. బస్ స్టేషన్లలో విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. దీంతో తర్వాత పరీక్షకు హాజరు కావడానికి అభ్యర్థులు మొత్తం కిక్కిరిసి వెళ్ళిపోవాల్సి వస్తోంది. బస్సులు.. రైళ్లు కిటకిటలాడుతున్నాయి.ఉత్తర్ ప్రదేశ్ అతి పెద్ద రాష్ట్రం. అక్కడ జనాభా కూడా అదే స్థాయిలో ఉంటుంది. అయితే నిరుద్యోగ యువతకు తగ్గట్టుగా అక్కడ నోటిఫికేషన్లు విడుదల చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలాకాల తర్వాత పోలీస్ డిపార్ట్మెంట్లో నోటిఫికేషన్ విడుదల చేయడంతో.. నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో ఉద్యోగానికి 88 మంది పోటీ పడుతున్నారంటే అక్కడ నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో కూడా ఉత్తరప్రదేశ్లో కొన్ని శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. అప్పుడు కూడా ఇంతే సంఖ్యలో నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. అప్పుడు కూడా రైల్వే స్టేషన్ లు.. బస్ స్టేషన్ లు నిరుద్యోగులతో కిటకిటలాడాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఉంది.

## పాలమూరు యూనివర్సిటీలో విద్యార్థి కార్తీక్ ఆత్మహత్య

- ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న కార్తీక్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరి వేసుకొని బలవన్మరణం.
- మృతుడి స్వగ్రామం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం కొత్తపల్లి..

**జయభేరి, మహబూబ్‌నగర్ :**

మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. యూనివర్సిటీలో చదువుతున్న కార్తీక్ అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. తోటి విద్యార్థులు గమనించి సమాచారం అందించడంతో ఈ ఘటన వెలుగుచూసింది. ఈ సంఘటనతో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ఒక్కసారిగా విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు, వర్సిటీ వర్గాల కథనం ప్రకారం.. మృతి చెందిన కార్తీక్ పాలమూరు యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. తన కోర్సుకు సంబంధించిన ప్రాజెక్టు రిపోర్టును కాలేజీలో సబ్మిట్ చేయటానికి అతడు యూనివర్సిటీకి వచ్చాడు. అయితే, ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ, అంతలోనే హాస్టల్ గదిలోకి వెళ్లి ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. కార్తీక్ ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు.

# ఆంజనేయుడికి ప్రత్యేక అభిషేకాలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు జరిగాయి. మంగళవారం ఆంజనేయుడిని సింధూరంతో అలంకరించి స్వామి వారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆంజనేయుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**నిత్యపూజలు..**

శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు.
శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం,వెండి జోడి సేవ,స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.
అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


**శ్రీనారసింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా మంగళవారం రూ.25,83,536 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,16,120,బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,50,600, వీఐపీ దర్శనం ద్వారా రూ.3,29,550, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.3,01,500, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.66,548, ప్రసాద విక్రయం ద్వారా రూ.10,07,820, కల్యాణకట్ట ద్వారా రూ.60,000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆలయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# తిరుమల వెంకన్న సన్నిధిలో..

## కుటుంబ సమేతంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట :**



ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని, శ్రీకాళహస్తిలో శివయ్య స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని,ఆలేరు నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధి రంగాలలో అగ్రగామిగా నిలపాలని ఆయా దేవుళ్లను ఆయన వేడుకున్నారు.

**తిరుమల వెంకన్న సన్నిధిలో...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే ప్రజా సేవలో మరింత నిబద్ధతతో పని చేసేలా స్వామివారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు.

**శ్రీకాళహస్తిలో అభిషేక పూజలు...**

శ్రీకాళహస్తి దేవాలయంలో బీర్ల అయిలయ్య ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు కుటుంబ సమేతంగా నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆయన స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## గంజాయి కేసులలో ముగ్గురు నిందితుల అరెస్ట్

**జయభేరి, తుర్కపల్లి, జూన్ 09 :**





యువత గంజాయికి దూరంగా ఉండాలని ఎస్సై తఖియుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలం రాంపూర్ గ్రామ శివారులో కాల్వ పక్కన అక్రమంగా గంజాయిని కలిగి ఉన్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి కాల్వ పక్కన ముగ్గురు అనుమానితుల్ని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి సుమారు 250 గ్రాముల గంజాయి లభించిందని తెలిపారు. సదర్ నిందితులు అట్టి గంజాయిని మర్కుక మండలం కరకపట్ల నుండి కొనుగోలు చేసి తుర్కపల్లికి తరలించి అమ్ముతున్నారని తెలిపారు. నిందితుల వద్ద నుండి పల్సర్ మోటార్ వెహికల్, మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి తాగే వారిపట్ల అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కేసు ఎస్పి అక్షాంశ్ యాదవ్, భువనగిరి జోన్ డిఎస్పి శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట సీఐ శంకర్ గౌడ్, పర్యవేక్షణలో ఎస్సై మహమ్మద్ తఖియుద్దీన్, సిబ్బందితో కలిసి చేదించినట్లు తెలిపారు.




## యాదగిరికొండపై ఎస్పీఎఫ్ స్వచ్ఛభారత్

- భక్తుల ఆహ్లాదకర వాతావరణానికి కృషి
- ఎస్పీఎఫ్ ఇన్స్ పెక్టర్ శేషగిరి రావు

**జయభేరి, యాదగిరిగుట్ట, జూన్ 09:**

తెలంగాణ ఎస్పీఎఫ్ డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం సిబ్బంది మంగళవారం తులసి కాటేజ్ నుండి మల్లాపురం వరకు పది కిలోమీటర్ల పరుగు నిర్వహించారు. అనంతరం కొండ పైన మాడ విధులలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా ఇందులో పాలుపంచుకున్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్పీఎఫ్ ఇన్స్ పెక్టర్ శేషగిరి రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సురక్షితంగా తరలించారు. ఈ సేవలో ఎస్ఐ రవి, ఏఎస్ఐలు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మందులు లేక వెలవెల పోతున్న వెల్నెస్ సెంటర్ నల్లగొండ



**జయభేరి, దేవరకొండ :**

ఉద్యోగులకు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్నెస్ సెంటర్లలో ముఖ్యముగా నల్గొండ జిల్లా కేంద్రములో ఏర్పాటు చేసిన సెంటర్లో వెళ్లిన వారికి 10 నుంచి 20 రకాల మందులు డాక్టర్లు వ్రాయగా మందులు అందజేసే విభాగములో 3 రకాలు, 5 రకాలు మందులు మాత్రమే అందజేస్తున్నారని ఈ రోజు హాజరైన ఉద్యోగులు, పెన్షనర్స్ ఆందోళన చెందినారు. కనీసం బి పి, గుండెకు సంబందించిన, మోషన్ ఫ్రీ, గ్యాస్ గోళీలు, కీళ్ల నొప్పుల క్రీమ్ లాంటి మందులు కూడా అందుబాటులో లేవని సిబ్బంది చెప్పడం విడ్డురముగా వుంది అని ఈ రోజు హాజరైన పెన్షనర్స్, ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసినారని వెలనెస్ సెంటర్ సందర్శించి దేవరకొండ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేసినారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అన్నిరకాల మందులు సరఫరా చేయాలని అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కోశాధికారి పంగునూరు లింగయ్య, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఇజాక్, పడమటి శాంతకుమారి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ తదితరులు తెలంగాణ ప్రభుత్వంను కోరినారు.

## POLYCET ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు



**జయభేరి, దేవరకొండ :**


పీఎంశ్రీజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , దేవరకొండలో పదవ తరగతి చదువుకొని ఉత్తమ మార్కులు సాధించి వేసవిలో ఎంతో శ్రమటోడ్చి POLYCET ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన మా విద్యార్థులు గంటల శివ, డి బాలు, రాఘవేంద్ర, ఇస్లావత్ రాహుల్ లు పేరొందిన వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సీట్లు సాధించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరిపెల్లి శ్రీనివాసులు అభినందించారు. ఈ విద్యార్థులకు వేసవిలో జూమ్ క్లాసులునిర్వహించి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ రాయుటకు ప్రత్యేక శిక్షణను అందజేసిన కొలనుపాక శ్రీపతిరావు , పాఠశాలగణిత ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఇట్టి అభినందన కార్యక్రమంలో శ్రీమతి హెప్సిబా మేడం, ఏజే వినయ్ కుమార్, కే సంతోష్ రెడ్డి, కే సైదులు, కే అంజయ్య ,ఆర్ హేమ్లు నాయక్, ఎం కళ్యాణి ,ఎన్ కొండయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధిక బరువుతో వెళ్తున్న టిప్పర్లు నిలిపివేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం



**జయభేరి, చింతపల్లి :**

చింతపల్లి గ్రామ మీదుగా అధిక బరువుతో మట్టి టిప్పర్లు నిలిపివేలని BRS,BJP ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన, తాసిల్దార్ కు అభివృద్ధి పత్రం అందజేత నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ నుండి అధిక బరువుతో మట్టి టిప్పర్లు చింతపల్లి గ్రామ మీదుగా ఇటుక బట్టీలకు తరలిస్తున్న విషయంపై చింతపల్లి బి ఆర్ ఎస్ బిజెపి వారి ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్, బిజెపి నాయకులు మాట్లాడుతూ అధిక లోడుతో చింతపల్లి గ్రామం మీదుగా వెళ్తున్న టిప్పర్ల కారణంగా మా గ్రామానికి చెందిన బిటీ రోడ్లు పాడు అయితున్నాయి, అ టిప్పర్ల కారణంగా గ్రామస్తులకు టిప్పర్ల వెనుక నుండి వచ్చే దుమ్ము ధూళి వలన ద్విచక్ర వాహన దారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున తక్షణమే మట్టి టిప్పర్లను తక్షణమే నిలిపివేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేసినారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేత

- చోక్లా తండా సర్పంచ్

జయభేరి, తుర్కపల్లి, జూన్ 09 :

యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు తుర్కపల్లి మండలం చొక్లా తండా సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ లో భూములు, ఇండ్లు కోల్పోతున్న తుర్కపల్లి మండలం చోక్లా తండా, కోక్య తండా, పిర్య తండా గ్రామ ప్రజలకు నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులు విడుదల చేసి, పునరావాసం కల్పించాలని వినతి పత్రంలో కోరినట్టు తెలిపారు. గిరిజన తండా వాసులకు ప్రభుత్వం ఇల్లుకు ఇల్లు, భూమికి భూమి, నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్ట్



జయభేరి, శ్రీకాకుళం, జూన్ 9 :

మరో నెల రోజుల్లో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారం కానుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించ బడునుంది. ఎప్పటికీ ప్రైవేటు ఎయిర్లైన్స్ తమ సర్వీసులను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాయి. దాదాపు ప్రపంచ ప్రఖ్యాత ప్రైవేట్ ఎయిర్లైన్స్ తమ సర్వీస్ లను నడపనున్నాయి. కానీ విశాఖ తో పాటు నగరం అనుసంధానంగా ఉండే ప్రాంతాల నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణ భారం కానుంది. అంతర్గత రహదారులు ఉన్నా.. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తేనే రవాణా ఇబ్బందులు తొలుగుతాయి. లేకుంటే చాలా ఇబ్బందికరమే. 50 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో రవాణాకు రెండు గంటల సమయం పట్టి అవకాశం ఉంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు మూడు నుంచి నాలుగు మార్గాలు ఉన్నాయి. అయితే ట్రాఫిక్ సమస్య దృష్టిలో ఏ మార్గంలో వెళ్లిన గంటన్నరకు పైగా సమయం పట్టి అవకాశం ఉంది. దీనిపై అధికార యంత్రాంగం కూడా అధ్యయనం చేసినట్లు తెలుస్తోంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ప్రధానంగా హనుమంతవాక, ఎండాడ, పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది, మారికవలస, అనంతపురం మీదుగా భోగాపురం వెళ్లాలంటే కచ్చితంగా 1.50 గంటల సమయం పట్టనుంది.అనకాపల్లి నుంచి భోగాపురం చేరుకోవాలంటే 80 కిలోమీటర్లు ప్రయాణించాలి. గంటన్నరలోగా చేరుకోవచ్చు. దానికి కారణం జాతీయ రహదారి ఉండడమే. 16వ నెంబర్ జాతీయ రహదారి ఉంది. అనకాపల్లి నుంచి ఎన్ హెచ్ 16 బైపాస్ మీదుగా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేరుకోవచ్చు.. స్టీల్ ప్లాంట్ నుంచి బయలుదేరాలి అనుకుంటే.. విశాఖ నగరానికి టచ్ చేయకుండా లంకెలపాలెం, సబ్బవరం మీదుగా ఎన్హెచ్ 16 ఎక్కి ఆనందపురం నుంచి భోగాపురం వెళ్లడానికి 1. 40 గంటల సమయం పడుతుంది. గాజువాక నుంచి కూడా అంతే.. విశాఖ నగరవాసులు భీమిలి మీదుగా చేరుకోవాలి అనుకున్నా గంటన్నర సమయం పడుతుంది హనుమంతువాక నుంచి అడవివరం, ఆనందపురం మీదుగా భోగాపురానికి 1.40 గంటల సమయం పట్టి అవకాశం ఉంది. అయితేభో గాపురం ఎయిర్పోర్ట్ కు ప్రత్యేకంగా రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కఠిన ఆంక్షలు అమలు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే విఎంఆర్డీఏ ఏడు రహదారులను ప్రతిపాదించింది. వాటిని అందుబాటులోకి తెస్తే కానీ.. భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణభారం తప్పదు.

## దేవాన్ష్ ఘాట్ కథ వెనుక...

జయభేరి, రాజమండ్రి, జూన్ 9 :

వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అందుకు సంబంధించి ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమైంది. ఈ తరుణంలో ఏపీ సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్ పేరుతో ఒక ఘాట్ వెలుగు చూసింది. సోషల్ మీడియాలో వైరల్ అంశంగా మారింది. దీనిపై మంత్రి లోకేష్ స్పందించారు. తక్షణం తొలగించాలని ఆదేశించారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆ బోర్డును తొలగించారు. అయితే దేవాన్ష్ పేరుతో ఉన్న బోర్డుకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ బోర్డు ఇటీవల ఏర్పాటు చేసింది కాదని... 2015 గోదావరి పుష్కరాల సమయంలోనే ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు.గోదావరి తీరంలో వందలాది ఘాట్లు ఏర్పాటు చేస్తున్నారు ఈసారి. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముని కూడలిలో ఒక పుష్కర ఘాట్ ఉంది. ఇది దేవాన్ష్ ఘాట్ పేరుతో ఉంది. అయితే ఇప్పటి బోర్డు కాదు అని.. పాత బోర్డు అని చెబుతున్నారు అధికారులు. 2015 లో గోదావరి పుష్కరాలు నిర్వహించిన సమయంలో.. అప్పటి రాజానగరం టిడిపి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఈ ఘాట్ కు దేవాన్ష్ పేరు పెట్టి ఏర్పాటు చేశారు బోర్డు.. నారా లోకేష్, బ్రాహ్మణిలకు 2015 మార్చి 21న జన్మించారు దేవాన్ష్. గోదావరి పుష్కరాలు 2015 జూలై 14 నుంచి 25 వరకు జరిగాయి. అయితే 2015లోనే ఈ బోర్డు ఉందని.. ఇప్పుడు ఏర్పాటు చేసింది కాదు అని అధికారులు తేల్చి చెబుతున్నారు.ఈ పుష్కర ఘాట్ కు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1979 పుష్కరాల సమయంలో దీనిని ఏర్పాటు చేశారు. అయితే దేవాన్ష్ పేరుతో ఉన్న ఈ పుష్కర ఘాట్ ను ఆదర్శ ఘాట్ గా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారని స్వయంగా రాజానగరం ఎమ్మెల్యే చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. జిల్లా కలెక్టర్ సైతం ఈ ఘాట్ ను పరిశీలించారు. మోడల్ ఘాట్ గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో దేవాన్ష్ ఘాట్ అంటూ వార్త వైరల్ కావడంపై స్పందించారు నారా లోకేష్. వెంటనే ఆ బోర్డు తొలగించే ఏర్పాటు చేశారు.

# పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు ఉద్యమం

- రాజకీయ పార్టీలతో చర్చలు జేపీసీల ఏర్పాటు
- ఉద్యమ కార్యాచరణపై జూన్ 16న కీలక సమావేశం
- జూన్ 16న కీలక సమావేశం

జయభేరి, షాద్ నగర్, జూన్ 09 :




ఉమ్మడి పాలమూరు జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన జేఏసీ ఆధ్వర్యంలో జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని నిర్ణయించినట్లు జేఏసీ కన్వీనర్ టీజీ శ్రీనివాస్ తెలిపారు. జేఏసీ ఏర్పాటు అనంతరం ఏప్రిల్, మే నెలలతో పాటు జూన్ మొదటి వారంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాజెక్టులను విస్తృతంగా పరిశీలించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో పాత్రికేయుల సమావేశాలు నిర్వహించి ప్రాజెక్టుల పరిస్థితిని ప్రజల దృష్టికి తీసుకువచ్చామని చెప్పారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులకు గత పాలకుల రాజకీయ వైఫల్యాలే కారణమని ప్రజా ప్రతినిధుల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు పంపినట్లు పేర్కొన్నారు. జేఏసీ చేపట్టిన కార్యక్రమాల ప్రభావంతో సాగునీటి అంశం రాజకీయ చర్చగా మారిందని, ప్రజా ప్రతినిధుల చొరవతో ముఖ్యమంత్రి జిల్లాకు సంబంధించిన నీటి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. జూన్ 4, 5 తేదీల్లో ముఖ్యమంత్రి చేపట్టిన పర్యటనలో కృష్ణా, భీమా నదులపై బ్యారేజీల నిర్మాణ అవకాశాలను పరిశీలించిన విషయాన్ని గుర్తు చేశారు.

అయితే ఈ అంశంలో అప్రమత్తంగా వ్యవహరించకపోతే కర్ణాటక రాష్ట్రానికే అధిక ప్రయోజనం కలిగే అవకాశం ఉందని, ఉమ్మడి మహబూబ్‌నగర్‌తో పాటు రంగారెడ్డి జిల్లాకు ఉపయోగపడే భారీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలపై స్పష్టత అవసరమని అభిప్రాయపడ్డారు. గద్వాల, మక్తల్ ప్రాంతాల్లో ప్రాజెక్టుల పరిశీలన అనంతరం జేఏసీ నాయకులు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. జూన్ 16 నుంచి 20 మధ్య జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, తాజామాజీ ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసి చర్చలు జరపాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే రౌండ్ టేబుల్ సమావేశాలు, పాదయాత్రలు, ఉమ్మడి జిల్లా కేంద్రంలో ధర్నా, నియోజకవర్గ స్థాయి జేఏసీల ఏర్పాటు వంటి అంశాలపై జూన్ 16న ప్రత్యేక సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు.

డిండి లిఫ్ట్ పేరుతో జిల్లాకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, దానిని రద్దు చేయాలని ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, చంద్రసాగర్ - అమ్రాబాద్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల సాధనకు ప్రత్యేక కృషి అవసరమని పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు, నీటి ప్రాజెక్టుల సాధన కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని టీజీ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఇప్పటివరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేట్ విద్య వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు

- "మన ఊరు మన బడి" కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో నూతన అడ్మిషన్ లు ప్రాంచించిన రాసుమల్ల గూడ సర్పంచ్ నత్తి శివరాములు

జయభేరి, షాద్ నగర్, జూన్ 09 :




రాసుమల్లగూడ సర్పంచ్ నత్తి శివరాములు మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము ఫరూక్ నగర్ మండలం రాసుమల్ల గూడా గ్రామంలో గ్రామ సర్పంచ్ నత్తి శివ రాములు మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో నూతన అడ్మిషన్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నత్తి శివ రాములు మాట్లాడుతూ...రాష్ట్రప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించిందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే మెరుగైన వసతులను వినియోగించుకుని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలో వేలాది లక్షల రూపాయలు పెట్టి విద్యార్థుల చదువుకోసం తల్లిదండ్రులు అప్పుల పాలై రోడ్డున పడుతున్నారని, దానికి దీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు రంగానికి ఏమాత్రం తగ్గకుండా, నాణ్యత ప్రమాణాలతో కూడిన వసతులను కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివారు ఎంతోమంది గొప్ప స్థాయికి ఎదిగారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,ప్రధానోపాధ్యాయులు నర్సింలు,ఉపాధ్యాయులు కవిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి జిల్లాలో 'రియల్' బూమ్ షురూ

జయభేరి, విశాఖపట్టణం :



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా జిల్లాల వారీగా అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ఆయా రంగాల వారీగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాలకు పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం.. పారిశ్రామిక ప్రగతితో నగరాలు, పట్టణాలతో పాటుగా పల్లె ప్రాంతాల రూపురేఖలు మార్చే ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుండటంతో.. జిల్లాల్లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రగతి వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఒకప్పుడు బెల్లం, చెరకు, మామిడికి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా ఇప్పుడు పరిశ్రమలను ఆకర్షించడంలో ముందంజలో ఉంది. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్, వారీ ఎనర్జీస్, లారస్ ల్యాబ్స్, బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్, లిథియం అయాన్ సెల్ ఫ్యాక్టరీ తదితర కంపెనీలు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటవుతున్నాయి. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కావడంతోపాటు.. నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అనకాపల్లి జిల్లాలోని పరవాడ, అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. ఎస్ రాయవరం, నక్కపల్లి, యలమంచిలి, పాయకరావుపేట మండలాల్లో స్థిరాస్థి రంగం ఇటీవలి కాలంలో బాగా పుంజుకుందని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి జిల్లాలో ఎకరం భూమి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉండేదని.. ఇప్పుడు ఎకరా రూ.కోటి వరకు పలుకుతోందని టాక్ వినిపిస్తోంది. విశాఖపట్నం తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనకాపల్లి జిల్లావైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు వ్యాపారులు అనకాపల్లి జిల్లాలో స్థలాల కొనుగోలుపై ఫోకస్ పెట్టినట్లు చెబుతున్నారు. నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో స్థలాలకు గిరాకీ పెరిగిందంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భూముల ధరలు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల భూములకు డిమాండ్ పెరగడంతో ఇటీవల కాలంలో ఈ జిల్లాలో రిజిస్ట్రేషన్లు కూడా భారీగా పెరిగాయి.అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి నుంచి భోగాపురం వరకు సెమీ రింగ్ రోడ్డు కూడా సిద్ధమవుతోంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే గంటన్నరలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లొచ్చు. సెమీ రింగ్ రోడ్డు రాకతో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి చెందడం ఖాయమంటున్నారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటైన, త్వరలోనే రాబోతున్న పరిశ్రమలకు ఎయిర్‌పోర్టు అనుసంధానం వరంగా మారనుంది. అంతేకాకుండా తుని, పాయకరావుపేట సమీపంలో ఎయిర్ స్ట్రిప్ ప్లాన్ చేస్తున్నారు. అనకాపల్లి పాయకరావు పేట జాతీయ రహదారి వెంట చిన్న చిన్న వ్యాపారాలు మొదలయ్యాయి. విశాఖపట్నంతో అనకాపల్లి జిల్లాకు రోడ్డు అనుసంధానం కూడా పెరగడం కూడా కలిసి వస్తుందని భావిస్తున్నారు. అనకాపల్లి, నక్కపల్లి, పరవాడ, పాయకరావుపేట ప్రాంతాలు పెట్టుబడికి అనుకూలమని కొందరు స్థిరాస్థి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభమైతే ఇక్కడ స్థలాల రేట్లు మరింత పెరుగుతాయని.. అనకాపల్లి మెగా స్టీల్ సిటీగా మారబోతుందని అంచనా వేస్తున్నారు.రాబోయే రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు రాబోతున్నాయని.. భవిష్యత్తులో నక్కపల్లి మండలం పరిశ్రమలకు కేంద్రంగా మారబోతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు అనకాపల్లి ప్రాంత ప్రజలు ఉపాధి కోసం విశాఖపట్నం వెళ్లేవారు.. పరిశ్రమల ఏర్పాటుతో అనకాపల్లి జిల్లాలోనే భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతోపాటు.. విశాఖ డివిజన్ పరిధిలోకి వెళ్లిన అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నుంచి చెరుకు, మామిడి పంట ఎగుమతి అవుతున్నాయి. అలాగే యలమంచిలి, పాయకరావుపేటలో మామిడి తాండ్ర కుటీర పరిశ్రమతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సమీపంలోనే మంచినీటి సరస్సు ఉండటంతో పర్యావరణ పరంగానూ అభివృద్ధి జరుగుతోంది.పరవాడ, అచ్యుతాపురంలో పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్లు, ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. అనకాపల్లి విశాఖపట్నానికి దాదాపు 40 కిలో మీటర్ల దూరంలో ఉంది.. గంటలోపే విశాఖపట్నం నుంచి అనకాపల్లి చేరుకోవచ్చు. రాబోయే రోజుల్లో విశాఖపట్నం, అనకాపల్లి జంట నగరాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే అనకాపల్లిలోని కొన్ని ప్రాంతాలు విశాఖపట్నంలో కలిసిపోయాయి. రాబోయే రోజుల్లో పరిశ్రమలతో పాటుగా ఐటీ కంపెనీలను అనకాపల్లి వరకు విస్తరించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ కారణాలతో అనకాపల్లి జిల్లాలో రియల్ బూమ్ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో చాలామంది ముందు చూపుతో అక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



## శాటర్ డే.. నో బ్యాగ్ డే

జయభేరి, వరంగల్, జూన్ 9:

తెలంగాణలోని పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాశాఖ 2026, 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈసారి కేవలం చదువుకే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్యాలెండర్‌లో పెద్దపీట వేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో.. క్యాలెండర్‌లోనే ప్రతిరోజూ క్రీడలు, ఆటలు నిర్వహించాలనే నిబంధనను విద్యాశాఖ పొందుపరిచింది.కొత్త నిబంధనల ప్రకారం.. పాఠశాలల్లో పిల్లలకు సాధారణ బోధనతో పాటు ప్రతిరోజూ క్రీడలు నిర్వహించాలి. విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచేందుకు కథల పుస్తకాలు, పత్రికలు, మ్యాగజైన్లు లాంటి వాటిని రోజుకు అరగంట పాటు చదివించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వీటితో పాటు, ప్రార్థన సమయంలో లేదా అది పూర్తయిన తర్వాత తరగతి గదిలో ఐదు నిమిషాల పాటు విద్యార్థులకు యోగా లేదా ధ్యానం చేయించటం తప్పనిసరి చేశారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు మొత్తం 227 రోజుల పాటు పనిచేస్తాయి. పదో తరగతి సిలబస్‌ను 2027 జనవరి 10వ తేదీ నాటికి, మిగిలిన తరగతులకు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని అధికారులు గడువు విధించారు. వచ్చే ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినంగా ఉంటుంది. వచ్చే సంవత్సరం ఏప్రిల్ 24 నుంచి జూన్ 13వ తేదీ వరకు (2027) వేసవి సెలవులు ఉంటాయి. 2027 మార్చి 15 నుంచి చివరి పనిదినం వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. తొలిసారిగా ఈ ఒంటిపూట బడుల తేదీలను విద్యా క్యాలెండర్‌లోనే ముందుగా ప్రకటించడం విశేషం.ఇక ప్రతి నెలా మూడో శనివారం విద్యార్థులకు నో బ్యాగ్ డేగా అమలు చేస్తారు. అదే రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశాలు కూడా జరపాలి. 1 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు భోజన విరామం తర్వాత సెప్టెంబరు వరకు ప్రతిరోజూ ఒక సబ్జెక్టుపై ప్రత్యేకంగా రెమిడియల్ తరగతులు నిర్వహించాల్సి ఉంటుంది. దీనివల్ల చదువులో వెనుకబడిన విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన పెంచుకునే అవకాశం లభిస్తుంది. కాగా.. మే 14న ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 19 వరకు కొనసాగించాలని విద్యాశాఖ ఆదేశించింది. అలాగే..గత ఏడాది స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను 6 నుంచి 7కు పెంచగా.. ఈసారి మళ్లీ వాటిని 6కు తగ్గించారు. ఈ సమావేశాలు జులై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, డిసెంబరు, ఫిబ్రవరి నెలల్లో జరుగుతాయి.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వివిధ సైన్స్ ప్రదర్శనల షెడ్యూల్‌ను క్యాలెండర్‌లో చేర్చారు. రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025, 26 జాతీయస్థాయి ఎగ్జిబిషన్‌ను అక్టోబరులో నిర్వహించనున్నారు. 2026, 27 సంవత్సరానికి సంబంధించి జిల్లా స్థాయి పోటీలను నవంబరు లేదా డిసెంబరులో, రాష్ట్రస్థాయి పోటీలను డిసెంబరు లేదా జనవరిలో జరుపుతారు. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2027 జనవరిలో నిర్వహించనున్నారు.

## కార్పొరేట్ కాలేజీల ఫీజు దోపిడి అరికట్టాలి

జయభేరి, హైదరాబాద్ :

కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ ముందు ఆందోళన జరిగింది. విద్యార్థులను మరియు తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) తెలంగాణ రాష్ట్ర శాఖ నాయకులు, హైయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ కు వినతిపత్రం అందజేసారు.



# వర్షాకాలంలో బట్టల దుర్వాసనతో ఇబ్బందా?

**వర్షాకాలంలో దుస్తులు త్వరగా ఆరకపోవడం, వాటి నుంచి దుర్వాసన రావడం చాలా సాధారణం. తేమతో కూడిన వాతావరణం వల్ల ఈ సమస్య ఎదురవుతుంది. అయితే, కొన్ని సులభమైన చిట్కాలను పాటిస్తే, ఈ దుర్వాసనను సులభంగా దూరం చేసుకోవచ్చు. వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణం చల్లగా, తేమగా మారుతుంది. ఈ సమయంలో దుస్తులు ఆరడానికి చాలా సమయం పడుతుంది.**

మూడు, నాలుగు రోజులు గడిచినా బట్టలు తడిగా ఉండిపోవడం, వాటి నుంచి చెడు వాసన రావడం చాలామందికి ఎదురయ్యే సమస్య. ఎంత పెర్ఫ్యూమ్ కొట్టినా ఆ వాసన వదలదు, ఫలితంగా ఆ దుస్తులు ధరించడం కష్టంగా మారుతుంది. అయితే, ఈ సమస్యకు కొన్ని సులభమైన పరిష్కారాలు ఉన్నాయి.

### 1. నిమ్మరసంతో దుర్వాసనకు చెక్:

మీరు దుస్తులు ఉతికేటప్పుడు వాడే సర్ఫ్‌లో (డిటర్జెంట్‌లో) కొద్దిగా నిమ్మరసం కలపడం వల్ల దుర్వాసన రాకుండా ఉంటుంది. నిమ్మరసంలో ఉండే విటమిన్ సి వాసనను తొలగించడమే కాకుండా, దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను కూడా చంపుతుంది. ఇది దుస్తులకు సహజమైన సువాసనను అందిస్తుంది.

### 2. బేకింగ్ సోడా:

దుస్తులు ఉతికే డిటర్జెంట్‌లో బేకింగ్ సోడా కలపడం వల్ల కూడా మంచి ప్రయోజనాలు కలుగుతాయి. బేకింగ్ సోడా ఒక అద్భుతమైన వాసన నివారిణి. ఇది దుస్తులలోని చెడు వాసనలను గ్రహించి తొలగిస్తుంది. అలాగే, ఉతికిన తర్వాత దుస్తులకు మంచి సువాసన కోసం కంఫర్ట్ వంటి ఫ్యాబ్రిక్ సాఫ్టెనర్‌లను ఉపయోగించడం వల్ల కూడా మంచి ఫలితాలు ఉంటాయి.

### 3. కర్పూరం బిళ్ళతో సువాసన:

వర్షాకాలంలో దుస్తుల నుంచి దుర్వాసనను పోగొట్టడానికి కర్పూరం బిళ్ళలు కూడా చాలా ఉపయోగపడతాయి. దుస్తులు ఆరిన తర్వాత లేదా వాటిని అలమరాలో భద్రపరిచేటప్పుడు, కొన్ని కర్పూరం బిళ్ళలను దుస్తుల మధ్య ఉంచండి. కర్పూరం సహజంగా సువాసనను వెదజల్లి, దుస్తులకు తాజాగా ఉండేలా చేస్తుంది. ఇది తేమను కూడా కొంతవరకు గ్రహిస్తుంది.

### 4. వాషింగ్ మెషిన్, డ్రైయర్ వాడకం:

ఈ రోజుల్లో చాలామంది వాషింగ్ మెషిన్, డ్రైయర్లను ఉపయోగిస్తున్నారు. ఇవి దుస్తులను త్వరగా ఆరబెట్టడంలో సహాయపడతాయి. అయితే, కొన్నిసార్లు డ్రైయర్ వాడినా కూడా తేమ వల్ల దుర్వాసన రావొచ్చు. పైన చెప్పిన చిట్కాలు వాషింగ్ మెషిన్‌లో ఉతికిన దుస్తులకు కూడా వర్తిస్తాయి. డ్రైయర్‌లో ఆరబెట్టిన తర్వాత కూడా తేలికపాటి దుర్వాసన అనిపిస్తే, ఈ నిమ్మరసం, బేకింగ్ సోడా లేదా కర్పూరం చిట్కాలను పాటించవచ్చు. ఈ చిన్న చిన్న చిట్కాలను పాటించడం ద్వారా వర్షాకాలంలో మీ దుస్తులు తాజాగా, సువాసనభరితంగా ఉండేలా చూసుకోవచ్చు.



# పండ్లను కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

**పండ్లు మన ఆరోగ్యానికి ఎంత మంచివో మనందరికీ తెలుసు. డాక్టర్లు సైతం ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని చెబుతారు. కానీ చాలా మంది పండ్లను కోసి కొన్ని గంటల తర్వాత తింటారు. అయితే కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. లేకపోతే అది మన శరీరం పై చెడు ప్రభావాన్ని చూపుతుంది.**

పండ్లు మన శరీరానికి మంచివని అందరికీ తెలుసు. ప్రతిరోజ పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటివి పండ్లలో సమృద్ధిగా ఉంటాయి. పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో పండ్లను చేర్చుకోవాలని వైద్యులు సూచిస్తారు. కొన్నిసార్లు మనం పండ్లను కోసి అలాగే ఉంచుతాం. ఆఫీసులు, ఏదైన ప్రయాణ సమయాల్లో కోసి తీసుకెళ్తుంటారు. కొంతమంది కోసి ఫ్రిజ్‌లో పెడతారు. కొన్ని గంటల తర్వాత వాటిని తింటారు. కానీ కోసిన పండ్లను ఎంతసేపట్లో తినాలి..? అవి ఎంతకాలం మంచిగా ఉంటాయి అనేది చాలా మందికి తెలియదు. ఇవి తెలుసుకోవడం చాలా ముఖ్యం.


### పండ్లు తినడానికి సరైన సమయం ఏమిటి?

పండ్లను ఏ సమయంలో తిన్న మంచిదేనని నిపుణులు అంటున్నారు. అయితే కొన్నింటిని ఉదయం ఖాళీ కడుపుతో, మరికొన్నింటిని రాత్రి వేళలో తినకూడదని చెబుతారు. ఏదైనా సరే మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని అంటున్నారు.

### కోసిన తర్వాత ఎంతసేపట్లో తినాలి..?

కోసిన వెంటనే పండ్లు చెడిపోవు. కానీ వాటిని ఎంత త్వరగా తింటే అంత మంచిది. నిజానికి కోసిన పండ్లలో ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుంది.

వేసవి, వర్షాకాలం సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉత్తమ సమయాలు. ఈ సీజన్లలో కోసిన పండ్ల వల్ల ఇన్ఫెక్షన్ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఎక్కువసేపు నిల్వ చేయకుండా వీలైనంత త్వరగా వాటిని తినాలి. పండ్ల నుండి అన్ని పోషకాలను పొందడానికి వాటిని కోసిన అరగంటలోపు తినడం ఎల్లప్పుడూ మంచిదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.



# మహిళలు.. ఈ వ్యాయామాలతో పీరియడ్స్ నొప్పి దూరం..

**ఋతుక్రమ నొప్పి నుండి ఉపశమనం పొందడానికి సున్నితమైన వ్యాయామం గొప్ప మార్గం. కొన్ని ప్రభావవంతమైన వ్యాయామాలలో పెల్విక్ టిల్ట్‌లు, నడుము, గ్లూట్ స్ట్రెచింగ్‌లు, పిల్లల భంగిమ వంటి యోగా భంగిమలు ఉన్నాయి. నడక, ఈత, తేలికపాటి కార్డియో కూడా రక్త ప్రసరణను మెరుగుపరచడం, సహజ నొప్పి నివారణ మందులుగా పనిచేసే ఎండార్ఫిన్‌లను విడుదల చేయడం ద్వారా సహాయపడతాయి.**

### పెల్విక్ టిల్ట్స్ :

మీ మోకాళ్లను వంచి, పాదాలను నేలపై ఉంచి మీ వీపు మీద పడుకోండి. మీ పొత్తికడుపు కండరాలను నిమగ్నం చేస్తూ, మీ పెల్విస్‌ను మెల్లగా పైకి వంచండి. కొన్ని సెకన్ల పాటు అలాగే ఉండి, ఆపై విశ్రాంతి తీసుకోండి. దీన్ని 1015 సార్లు పునరావృతం చేయండి. ఇలా చేస్తే ఋతుక్రమ నొప్పి నుంచి బయటపవచ్చు.

### నడుము కింది భాగం, గ్లూట్ స్ట్రెచ్:

మీ కుడి పాదాన్ని ముందుకు, ఎడమ పాదాన్ని వెనుకకు ఉంచి, మడమను పైకి లేపి ప్రారంభించండి. మీ ముందు మోకాలిని వంచి, మీ చేతులను తలపైకి చాచండి. సాగదీసేటప్పుడు మీ తుంటిని కుడి వైపుకు బయటికి కదిలించండి. దీనివల్ల పీరియడ్ పెయిన్ దూరం అవుతుంది.

### పిల్లల భంగిమ:

నేలపై మోకరిల్లి మీ మడమల మీద తిరిగి కూర్చోండి. ముందుకు వంగి, మీ మొండెంను మీ తొడల మధ్య ఉంచండి. మీ చేతులను ముందుకు చాచండి లేదా వాటిని మీ వైపులా విశ్రాంతి తీసుకోండి. ఈ భంగిమను కొన్ని నిమిషాలు పట్టుకోండి. ఈ భంగిమ ద్వారా ఋతుక్రమ నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### ఇతర ఉపయోగకరమైన వ్యాయామాలు:

సున్నితమైన యోగా భంగిమలు కండరాలను సడలించడానికి మరియు ఉద్రిక్తతను తగ్గించడానికి సహాయపడతాయి. చురుకైన నడక రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు నొప్పిని తగ్గిస్తుంది. నీటిలో ఈత సామర్థ్యం మద్దతు, సున్నితమైన వ్యాయామాన్ని అందిస్తుంది. కొన్ని పైలేట్స్ వ్యాయామాలు కోర్ కండరాలను బలోపేతం చేస్తాయి మరియు భంగిమను మెరుగుపరుస్తాయి.

### ముఖ్యమైన విషయాలు:

ఏదైనా వ్యాయామం నొప్పిని కలిగిస్తే, ఆగి విశ్రాంతి తీసుకోండి. భారీ వ్యాయామాలు కొన్నిసార్లు తిమ్మిరిని మరింత తీవ్రతరం చేస్తాయి. పుష్కలంగా నీరు త్రాగడం వల్ల కండరాల తిమ్మిరిని నివారించవచ్చు. హీటింగ్ ప్యాడ్ వేయడం లేదా వెచ్చని స్నానం చేయడం కూడా ఉపశమనం కలిగిస్తుంది.



